


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 71 | వెల : 4 | సోమవారం 24 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## భారత్ ఘన విజయం



దుబాయ్ వేదికగా జరిగిన దాయాదుల పోరులో టీమిండియా ఘన విజయం సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించింది. 2017 నాటి ఫైనల్లో పాక్ చేతిలో ఎదురైన పరాభావానికి ప్రతీకారం తీర్చుకుంది. చాన్నాళ్ల తరావత కింగ్ కోహ్లీ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. తన కెరీర్‌లో 51వ సెంచరీ సాధించాడు. కోహ్లీకి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. తాజా గెలుపుతో భారత్ సెమీస్ అవకాశాలు ఖరారయ్యాయి

## భారత్‌లో 7 ప్రాజెక్టులకు
# యుఎస్ ఎయిడ్ నిధులు

- అవి 'ఓటర్ల సంఖ్య పెంపుదల'తో సంబంధం లేనివి
- ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23 :** భారతీయ ఎన్నికలపై ప్రభావంలో యుఎస్ ఎయిడ్ పాత్ర ఉందనే ఆరోపణలతో రాజకీయ వివాదం రేగుతున్న నేపథ్యంలో ఆ సంస్థ 202324లో 750 మిలియన్ డాలర్లు విలువ మేరకు ఏడు ప్రాజెక్టులకు నిధులు సమకూ ర్చిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. 202324కు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం, 'ప్రస్తుతం భారత ప్రభుత్వంతో భాగస్వామ్యంలో యుఎస్ ఎయిడ్ మొత్తం 750 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో ఏడు ప్రాజెక్టులను అమలు చేస్తోంది'. 202324 ఆర్థిక సంవత్సరం కోసం ఏడు ప్రాజెక్టుల కింద యుఎస్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ ఎయిడ్) మొత్తం రూ. 97 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 825 కోట్లు) మేరకు బాధ్యత తీసుకుందని ఆ నివేదిక తెలియజేసింది. ద్వైపాక్షిక ఆర్థిక సహాయ పథకాలకు సంబంధించిన నోడల్ విభాగమైన ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఆ నివేదికలో 202324లో నిధులు సమకూర్చిన ప్రాజెక్టుల వివరాలు కూడా పంచుకున్నది. ఆ సంవత్సరం ఓటర్ల సంఖ్య పెంపుదల కోసం ఏవిధమైన నిధులూ సమకూర్చలేదు. కానీ వ్యవసాయ, ఆహార భద్రత కార్యక్రమం, నీరు, పారిశుద్ధం, హైజీన్ (వాష్), పునర్వినియోగ ఇంధన శక్తి, విపత్తు నిర్వహణ, ఆరోగ్య రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ (ప్రభుత్వ సామర్థ విభాగం) తాము 'ఓటర్ల సంఖ్య' పెంపుదల కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల గ్రాంట్‌ను రద్దు చేశామని ప్రకటించిన తరువాత ఈ నెల ప్రథమార్థంలో రాజకీయ వివాదం రేగింది.

## తెలంగాణ ఎండోమెంట్ భూములు వేరే రాష్ట్రాల్లో...?



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితో పాటు వాటి పరిధిలోని భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడంతోపాటు జియోట్యా గింగ్ చేపడుతోంది. అయితే, భూములు తిరిగి స్వాధీనం చేసు కునే క్రమంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో దేవాదాయ శాఖ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే దీనిపై ఆ శాఖ అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపారు.అందులో 25 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలోఉన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో భూములు యథేచ్ఛగా ఆక్రమణకు గురయ్యాయి. ఇందులో భాగంగానే భూములను జియో ట్యాగింగ్ చేస్తూనే మరోవైపు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి జిల్లాకు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రస్థాయిలో భూములపై అవగాహన ఉన్నవారితో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో, జిల్లాలో రెండు వేర్వేరుగా ఈ టీమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.





## యాదగిరిగుట్టలో బంగారు గోపురం
# ఆవిష్కరించిన సీఎం రేవంత్

**యాదాద్రి,ఫిబ్రవరి 23:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు 11.54కి మూలా నక్షత్రం, వృషభ లగ్నం, పుష్కర అంశంలో లక్ష్మీనరసింహ స్వామివారికి స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు ఆలయంలో నేటి నుంచి మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్వర్ణ గోపురాన్ని రేవంత్ ప్రారంభించారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం వారు అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలునిర్వహించారు.

## 10 కోట్ల మంది రైతులకు నేడు పిఎం కిసాన్ నిధులు

- సుమారు రూ. 22 వేల కోట్లు

**విడుదల చేయనున్న ప్రధాని**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23 :** బీహార్‌లోని భాగల్పూర్‌లో పిఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా సుమారు పది కోట్ల మంది భూమి ఉన్న రైతులకు 19వ విడతగా రూ. 2000 వంతున సుమారు రూ. 22 వేల కోట్ల నిధులను ప్రధాని సోమవారం విడుదల చేయనున్నారు. 'ఈ నిధుల విడుదల పిఎం కిసాన్ పథకాన్ని ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా అమలు చేస్తుండడానికి ప్రతీక అవుతుంది. దేశవ్యాప్తంగా రైతుల ఆర్థిక సంక్షేమాన్ని పటిష్ఠం చేస్తుంది' అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించినప్పటి నుంచి 18 విడతలుగా దేశంలోని 11 కోట్ల మందికి పైగా భూమి ఉన్న రైతుల కుటుంబాలకు ఇంత వరకు రూ. 3.46 లక్షల కోట్లకు పైగా నిధులు పంపిణీ చేశారు. పిఎం కిసాన్ పథకం ప్రపంచంలోని అతిపెద్ద డిబిటి పథకాల్లో ఒకటి.



ఎస్ఎల్‌బిసిలో కొనసాగుతున్న
## సహాయక చర్యలు

**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 23 :** జాతీయ ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్ఎఫ్) బృందాలతో సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు కొనసాగుతు న్నాయి. రెండు బృందాలతో రెస్క్యూ టీం సభ్యులు 11 కిలో మీటర్ల వరకు ట్రైన్ లో వెళ్లారు. అక్కడి నుంచి 14 కిలో మీటరు మైలు రాయి వరకు నడుచుకుంటూ వెళ్లారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా
# జాబ్ క్యాలెండర్

- ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్‌లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ రిక్రూట్మెంట్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఆదివారం ప్రజా భవన్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిప్యూటీ సీఎం కలిసిన సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. రామగుం డంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని 100 శాతం జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల డిప్యూటీ సీఎంకు అసిస్టెంట్ ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు. జెన్‌కోలో అక్టోబర్ 2024 లో ఇచ్చిన ఎఇ నుంచి ఎడిఇ పదోన్నతులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని, టీజీ ట్రాన్స్‌కో, డిస్కం కంపెనీల్లో నియామకాలు పదోన్నతుల అంశాలను వారు



## రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు
# గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి రాష్ట్ర ప్రభుత్వంగ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సరఫరా దారుల నుంచి దరఖా స్తులను మార్చి 15 వరకు స్వీకరిస్తున్నట్టు వెల్లడించింది.

## త్వరలో బాధ్యతలు చేపట్టనున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ, మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్జీ, మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్ త్వర లో బాధ్యతలను చేపట్టనున్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన పదిహేను నెలల్లోపే మూడో ఇన్‌చార్జీగా మీనాక్షి నటరాజన్ తన మార్క్‌ను చూపించబోతున్నారు. ఈ నేపథ్య ంలోనే ఆమె ముందున్నపలు సవాళ్లను ఎదు ర్కొవడానికి వ్యూహాలను రూపొందిస్తున్న ట్టుగా తెలిసింది. అందులో భాగంగా రాష్ట్రంలోని కాంగ్రెస్‌లో నెల కొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆమె ఆరా తీసినట్టుగా తెలిసింది. ఎమ్మెల్యేలు, మంత్రులు, కేడర్‌ల మధ్య మనస్పర్ధల గురించి పలువురు సీనియర్‌లను ఆమె అడిగి తెలుసుకున్నట్టుగా సమాచారం. నియోజకవర్గాల వారీగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి, రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాల గురించి ఆమె కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఆమె రాహుల్‌గాంధీ టీంలో ముఖ్యమైన నేతగా వ్యవ హారిస్తున్నారు.ఇప్పటికే పలువురి పనితీరుపైఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ప్రస్తుతం పలు నియోజ కవర్గాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరిం చడంతో పాటు అందరినీ సమన్వయం చేసుకొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయతీరాలవైపు తీసుకెళ్లేలా చూడాలని రాహుల్‌గాంధీ ఆమెకు సూచించినట్టుగా తెలిసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దేశాభివృద్ధిలో సెంట్రల్ ఎక్సైజ్ విభాగ సేవలు

**(24 ఫిబ్రవరి "సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం" సందర్భంగా)**

1855లో భారత దేశంలోనే అతి పురాతనమైన విభాగం "సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్" ఏర్పడింది. భారత రెవెన్యూ, ఆర్థిక శాఖల పరిధిలో పని చేస్తున్న సెంట్రల్ ఎక్సైజ్ లేదా సెంట్రల్ జిఎస్టీ శాఖ ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ టాక్స్, కస్టమ్స్ డ్యూటీ, నార్కొటిక్స్ డ్యూటీ, జీఎస్టీ లాంటి పన్నులను సక్రమంగా వసూలు చేయడంలో ప్రధాన భూమికను నిర్వహిస్తూ, మాద కద్రవ్యాల అక్రమ రవాణాను కూడా అరికట్టడంలో తన వంతు కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది. సెంట్రల ఎక్సైజ్ దినోత్సవం: 24 ఫిబ్రవరి 1944న "సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సాల్ట్ చట్టం–1944" ఏర్పడిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 24 ఫిబ్రవరిన దేశవ్యాప్తంగా "సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా సామాన్య ప్రజలకు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ పట్ల కనీస అవగాహన కల్పించడంతో పాటు సదస్సులు, కార్యశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాలయాల్లో పోటీలు, అవార్డుల ప్రదానం లాంటివి నిర్వహించడం జరుగుతుంది. సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో నిష్టతో సేవలందించిన సిబ్బందిని గుర్తించి సన్మానాలు కూడా చేయడం అభినందనీయం. జిఎస్టీ అమలు: వస్తు ఉత్పత్తి పరిశ్రమల వ్యాపార లావాదేవీల్లో అవకతవకలను అరికట్టడానికి, పారదర్శకత పెంచడానికి, సత్సాంప్రదాయాలను నెలకొల్పడానికి, సంబంధిత చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కృషి చేస్తున్నది. ఈ శాఖలో కస్టమ్స్ ఆక్ట్–1962, కస్టమ్స్ ట్రాఫిక్ ఆక్ట్–1975, సెంట్రల్ ఎక్సైజ్ ఆక్ట్–1944, సర్వీస్ ఆక్ట్ లాంటి చట్టాలను గట్టిగా అమలు చేయడంలో సెంట్రల్ ఎక్సైజ్ పాత్ర చాలా పెద్దది. ప్రస్తుతం అమలు అవుతున్న జిఎస్టీ అమలు 01 జూలై 2017 నుంచి అమలులోకి వచ్చింది. పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరిగితే ప్రభుత్వ ఆదాయం పెరిగి పేదరిక నిర్మూలనతో పాటు దేశాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలు తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు దేశ ఆదాయం భారీగా పెరగడం, వాటితో దేశ సుస్థిరాభివృద్ధి సుసాధ్యం కావడం జరుగుతుందని గమనించి అవినీతికి తావులేని ప్రభుత్వ యంత్రాంగాలు విధి నిర్వహణలో నిమగ్నం అయినపుడు నీతివంతమైన పాలన, పౌర సమాజం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. "ధనవంతున్ని కావాలని కలలు కనడం కన్న లక్ష్యాలను ఛేదిస్తూ విజయ తీరాలను ముద్దాడడం మిన్న" అని నమ్ముదాం, మనం ఎదుగుతూ, మన దేశాభివృద్ధికి దోహదపడదాం. డా బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# మైనార్టీల విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తా.

**ఉర్దూ మీడియం డీఎస్సీ నిర్వహణ కోసం.. పోస్టులను డీరిజర్వ్ చేసేందుకు కౌన్సిల్లో గొంతెత్తుగ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వండిఎంఐఎం నేతలను కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**



**కరీంనగర్, ఫిబ్రవరి 24:-** కరీంనగర్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ, నగరంలో దారుస్సలాంలో, కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ప్రసన్న హరిక్రిష్ణ కోరారు. ఈసందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల బలోపేతం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానని స్పెషల్ ఉర్దూ డిఎస్సీ నిర్వహించేందుకు శాసనమండలిలో ప్రభుత్వంతో పోరాడుతానని ఉర్దూ మీడియం విభాగంలో ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసేందుకు ముస్లిం ఎమ్మెల్యేలతో కలిసి గల మెత్తుతానని సూత్రప్రాయంగా తెలిపారు. ఉర్దూ మీడియం విభాగంలో చదివిన పట్టభద్రుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఈనాలుగు జిల్లాల్లో అర్బన్ ఏరియాల్లో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు మైనార్టీ గ్రాడ్యుయేట్లు తనకు మెజార్టీగా అండగా ఉంటారని, మైనార్టీ వర్గం నుంచి ఉన్న తనకు ఎంఐఎం పార్టీ మద్దతు ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను డబ్బున్న ధనికుడిని కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మద్దతుతో వారి అభ్యున్నతి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాలు నాకు ఓటేస్తారని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు అంశం తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ చేతిలో ఉందని, తమ అధినేత దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి, ఆయన ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వమంటే వారికి మద్దతు ప్రకటిస్తామని గులాం అహ్మద్ హుస్సేన్, హరికృష్ణ కు చెప్పారు.

# పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగుడ సాధించలేదు

**మైనార్టీ గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు...కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది. మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు. బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా**




**కరీంనగర్:** జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగాప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థినరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని , నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజా భవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

# మూల నివాసి బహుజన సమాజ్ జోడో యాత్రను విజయవంతం చేయండి.

**బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య.**



**మిర్యాలగూడ 23 ఫిబ్రవరి,( న్యూస్ 9 )** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రాం ఆదేశాల పిలుపు మేరకు 2025 ఏప్రిల్ 9న,జైల్ భరోసా ఆందోళన కార్యక్రమంను దేశంలోని 500 లకు పైగా గల భారత్ ముక్తి మోర్చా కార్యాలయం ముందు ధర్నా ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించాలని అలాగే 2025 జూలై 1న,దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలలో భారత్ ముక్తి మోర్చా,రాష్ట్రీయ పిచ్చాడ వర్గ్ మోర్చా, బహుజన క్రాంతి మోర్చా,రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో భారత్ బందును విజయవంతంగా నిర్వహించాలనే ఆదేశాల ద్వారా తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణం అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం కరపత్రంను బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాల సంఘం నాయకులతోపాటుగా ప్రజలతో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మీడియా ముఖంగా మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై తీవ్రంగా వ్యతిరేకిస్తూ పలు అంశాలను వివరించడం జరిగింది. వాటిల్లో దేశవ్యాప్తంగా ఎన్నికల విధానం ఈవీఎం పద్ధతి ద్వారా ఓటింగ్ నిర్వహించడం వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని దాని మూలంగా రాజ్యాధికారం అసమర్థుల చేతుల్లోకి పోతున్నదని దాని మూలంగా బహుజనుల అసమానతలకు కారణమవుతున్నాయని ఈ అంశాలను పరిశీలించి జాతీయ ఎన్నికల కమిషన్ వెంటనే ఈవీఎంల ఓటింగ్ పద్ధతి ద్వారా కాకుండా పాత పద్ధతి బ్యాలెట్ ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నికల నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, బహుజన ముక్తి పార్టీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు మోషన్, తెలంగాణ రాష్ట్ర కమ్మరి సంఘం అధ్యక్షుడు వీరాపురి రామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య, తెలంగాణ బీసీ రాజ్యాధికార సమితి కార్యదర్శి మరియు బీసీ జేఏసి కో– కన్వీనర్ దాసరాజు జయరాజు, టిడిపి నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదయ్య,రజక సంఘం సభ్యులు సుధాకర్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబానికి అండగా బిజెఆర్ యూత్ విస్సన్నపేట

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**విస్సన్నపేట బాబు జగజ్జీవన్ రావ్ నగర్ కు చెందిన తేళ్లూరి ఆనంద్ ఇటీవల ఆటో ఆక్సిడెంట్ గురై ఆర్థికంగా తీవ్ర నష్ట వాటిల్లటంతో మానవత్వంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలి చిన బిజేఆర్ నగర్ లోని యువకులు ఏకమై నగదు15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది లాంటి ఉన్నత ఆశయాలు యువత చేసిన సహాయానికి బాధ్యత కుటు ంబంతో పాటు కాలనీలోని వారు కృత జ్ఞతలతో పాటు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె పాము రాంబాబు, మేసే పం కృష్ణ చైతన్య, మేకల కిరణ్ కుమార్, దగ్గుల మల్లయ్య, మల్లాది రవి, సింగపం బాబు, బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పదవి బాధ్యతలు స్వీకరించిన రాజన్న ఉత్సవ కమిటీ

**వేములవాడ.** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 25 నుండి 27 వరకు జరిగే మహాశివరాత్రి జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీ సభ్యులను నియమించగా. ఆదివారం ఆలయ ఈఓ వినోద్ రెడ్డి అధ్యక్షతన ఉత్సవ కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం ఏర్పా టుచేసిన సమావేశంలో సామాన్య భక్తులకు త్వరగా దర్శనం ఆయ్యేలా చూడాలని వికలా ంగులకు, వృద్దులకు, చిన్న పిల్లలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలనీ భక్తులకు ఎక్కడ ఇబ్బ ందులు కల్గకుండా చూడాలని పలు సమస్యలమీద చర్చించారు.





# రాజన్నసిరిసిల్ల జిల్లాలో గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి.

**వేములవాడ.** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన అగ్రహారం విష్ణు అనే కానిస్టేబుల్ గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. అయితే విష్ణు సిరిసిల్లలోని 17 వ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు విష్ణు మృతితో పలువురు పోలీస్ అధికారులు సిబ్బంది సంతాపం ప్రకటించారు. మృతునికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు.



## ప్రజావాణికార్యక్రమం రద్దు :: రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**వేములవాడ** జిల్లా సమీకృత కార్యాలయ సముదాయము (కలెక్టరేట్) లో సోమవారం నాడు (24.02.2024) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రజలు వినతులు ఇవ్వడానికి సోమవారం కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మరియు మహా శివరాత్రి జాతర సందర్భంలో అధికారులంతా క్షేత్ర స్థాయిలో ఎన్నికల, జాతర విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించ వలసిందిగా పేర్కొన్నారు.



# తెలంగాణ 15 కొత్త జిల్లాలను

మరియు 42 అసెంబ్లీ నియోజకవర్గాలను, ప్రభావితం చేసే చదువుకున్న గ్రాడ్యుయేట్ ఓటర్ల ఓట్లు ఎటువైపు 56 మంది పోటీ అభ్యర్థులుబరిలో ఉన్న కరీంనగర్, మెదక్ ,నిజామాబాద్, మరియు అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఉత్కంఠంగా మారిన ఎన్నికల పోటీ. కరీంనగర్–మెదక్–నిజామాబాద్–అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం హెూరాహెూరీగా సాగుతోంది.గ్రాడ్యుయేట్ ఓటర్ల మద్దతును కూడ గట్టుకునేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా పోటీని ఎదుర్కోవడానికి ముందు కదులుతుండగా, పోటీలో ఉన్న అందరు అభ్యర్థులకు వారి వారి శక్తి మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు.ఈనెల 27న పోలింగ్ జరగనుండగా ,25 సాయంత్రం నుంచి అభ్యర్థుల ప్రచారం ముగియనుంది.ముఖ్యంగా ఈ ఎన్నికలకు ప్రధాన ప్రతిపక్షమైన,బీఆర్ఎస్ దూరంగా ఉండగా ...బీఎస్పీ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు రంగంలో నిలిచి ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీ ఇసు_న్నారు. ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 499 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.



**పురం ప్రదీప్ కుమార్, వార్తలు పత్రిక ఎడ్యుకేషనల్ మరియు న్యూస్ కరస్పాండెంట్.**

# ఫ్రీ..చికెన్ మేలాకు విశేష స్పందన..




**సంగారెడ్డి :** చికెన్. కోడిగుడ్ల వినియోగంపై అవగాహనలో భాగంగా ఆదివారం ఆందోల్ మండలం చింతకుంట లో వెంకాబ్ చికెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చికెన్ మేళ్లకు విశేష స్పందన వచ్చింది. రెండువేల ఉడికించిన కోడిగుడ్లు.. 200 కేజీల చికెన్ వ్వండి కార్యక్రమానికి హాజరైన ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 70 డిగ్రీల సెల్సియస్ లో చికెన్ వండి తింటే ఎలాంటి హాని ఉండదని సూచించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక పౌల్ట్రీ నిర్వాహకుడు కాలేద్ ..వెంకాబ్ చికెన్ సంస్థ నిర్వాహకులు ఉన్నారు.

# చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి పనులను ప్రారంభించిన కొల్లి హనుమంత్ రావు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి :-**కారంపూడి పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయం స్లాప్ పగుళ్లు రావడంతో దేవాలయం అంత ఇటీవల కురిసిన వర్షానికి వర్షపు నీరు అంతా దేవాలయంలో చేరిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడటం ఎండోమెంట్ అధికారి కొల్లి హనుమంతరావు గ్రహించి దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనితో దేవాదాయ శాఖ వెంటనే దేవాలయం పనులను ప్రారంభించాలని అధికారి కొల్లిహనుమంతరావుకి ఆదేశాలు జారీ చేయడంతో ఆదివారం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి దేవాలయం అభివృద్ధి పనులకు రూ. 1.48,600 ను విడుదల చేసిందని తెలిపారు. దీంతో వెంటనే అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని అన్నారు.



# మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి కి వేసి గెలిపించాలి పంగులూరి

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు. ఆదివారం కారంపూడి మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంగులూరి అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటుపడుతూ పారిశ్రామికవేత్తల ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించేందుకు కృషి చేస్తూ ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబ రుస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఉపా ధ్యాయులను వైన్ షాపులు ముందు విధులు నిర్వర్తించేలా చేసి ఉపాధ్యాయ ఉద్యోగ విధు లను చులకన చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయ



అధికారులను భాగస్వాములు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కలసికట్టుగా పనిచేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ మద్దతు తెలపాలని పంగులూరి అంజయ్య కోరారు ల

# విద్యార్థులు నవ సమాజాభివృద్ధికి నిర్మాతలుగా ఎదగాలి

## కైరళి పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్

**మిర్యాలగూడ 23 ఫిబ్రవరి,( న్యూస్ 9 )**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బంగారు గడ్డలోని కైరళి స్కూల్ లో 2015 నుంచి 2021 వరకు సెవెంత్ క్లాస్ ఉతీర్ణులైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హమీద్ షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ మరియు హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ తెలియజేశారు.పూర్వ విద్యార్థులను సమీకృతం చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ షేక్ అహ్మద్,పూర్వ ఉపాధ్యాయుడు ఆర్గనైజర్ బాబా షర్ఫోద్దీన్ లను ఈ సందర్భంగా హమీద్ షేక్ అభినందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం మరింత పెంపొందుతుందన్నారు.నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత భావి పౌరులని అభివర్ణించారు.ప్రతి విద్యార్థి వారి యొక్క తల్లిదండ్రులను,విద్యను నేర్పిన గురువులను,ఆపదలో సహాయం చేసిన ఆపన్నులను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దని కోరారు.కైరళి స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత




చదువుల్లోనూ మెరుగైన ఫలితాలను కనబరుస్తున్నారని అన్నారు. నాణ్యమైన విద్యకు కైరళి స్కూల్ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అభివర్ణించారు.ఇక్కడ చదువుకున్న విద్యార్థులను వారి టీచర్స్ అకాడమిక్ తో పాటుగా క్రీడల్లోనూ అత్యుత్తమములుగా తీర్చి దిద్దుతున్నారని ప్రశంసించారు. రానున్న రోజుల్లో కైరళి స్కూల్




విద్యార్థులు మరెన్నో ఘన విజయాలను సాధించాలని హమీద్ షేక్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్,కైరళి స్కూల్ టీచర్స్ రహీమున్నీసా,రేష్మా,నసీమున్నీసా, బీపాషా,సంధ్యా,కైరళి స్కూల్ పూర్వ విద్యార్థుల తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# భవిష్య నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో

## పాల్గొని ఆశీర్వదించిన తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు



### కొలికపూడి శ్రీనివాసరావు

**విసన్నపేట న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**

శ్రీవాణి ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేత (చంద్రుపట్ల)కాకర్ల అప్పారావు గారి కుమార్తె చిన్నారి భవిష్య ను ఆశీర్వదించిన తిరువూరు శాసనసభ్యులు గౌరవ శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు గారు ఈ కార్యక్రమం కాకర్ల అప్పారావు, తుమ్మలపల్లి అనిల్,సునీల్, మురుగుల ప్రసాద్, రామ్మోహన్ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నటం జరిగింది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: గోళ్ల సురేష్ యాదవ్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతి నిధి:-**

ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సమయం దగ్గర పడటంతో పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. ప్రైవేటు పాఠశాలలు విద్యాసంస్థలు సచివాలయాలు తోపాటు పట్టబద్ధుల ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం టీడీపీ పార్టీ కార్యాలయంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను వైన్ షాపులు వద్ద విధులు నిర్వర్తించేలా ఒత్తిడి తీసుకువచ్చి అవహేళన చేశారని అన్నారు. ప్రతి నెల 1వ తారీకు ఉద్యోగులు జీతాలు అందుకున్న



దాఖలాలు చాలా తక్కువ అని జీతాలు వస్తే చాలు అనే స్థాయికి ఉద్యోగులను దిగజార్చిన ఘనత గత వైసిపి పాలకులకే దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దిగజార్చినప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తూ ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి పెట్టుబడులు పెట్టించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతూ ఉందని అన్నారు. రాజధాని లేని ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ చేసిన ఘనత గత పాలకులదేనని అన్నారు. రాష్ట్ర రాజధాని పునర్నిర్మానానికి ఎన్ డి ఏ ప్రభుత్వం కృషి చేస్తూ ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు పట్టభద్రులు శాసనమండలి ఎన్నికలలో కూటమి అభ్యర్థికి పలకాలని కోరారు.

# పీఆర్టీయూ టిస్ విజయం



- పీఆర్టీయూ వినతికి సీఎం గ్రీన్ సిగ్నల్
- ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల మంజూరుకు సీఎం అంగీకారం
- సీఎంను కలిపిన మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి

**సిద్దిపేట, ఫిబ్రవరి 23:** పీఆర్టీయూ విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.గురుకుల పాఠశాలల పని వేళలు మార్పు,ఉద్యోగ,ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వడానికి సీఎం అంగీకారం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి,పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురుకుల పనివేళల మార్పు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన సీఎం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల పాఠశాల పనివేళలు గత విద్యా సంవత్సరం మాదిరిగా ఉదయం 9 గంటల కు ప్రారంభమయ్యే విధంగా టైం టేబుల్ మార్పు చేస్తామని చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించాలని, వీటిని మోడల్ గురుకుల ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అందించాలని, మోడల్ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలని కోరగా వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామి ఇచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేల్స్ ఇవ్వాలని కోరగా బడ్జెట్ సమీక్షించి వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తానని సీఎం తెలిపారు. పీఆర్టీయూ విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించి ఉత్తర్వులు ఇవ్వడానికి అంగీకరించినందుకు ఎనుముల రేవంత్ రెడ్డి పీఆర్టీయూ రాష్ట్ర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**సిద్దిపేట, ఫిబ్రవరి 23:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి నర్మెట్ట ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యా శాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన 70 వార్షికోత్సవానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య చదివిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని చెప్పారు. దీనివల్ల ఇక్కడ చదివిన విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని కల్గి ఉంటారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో బట్టీ పట్టే విధానం ఉండదని, చదువుకునే విద్యార్థులపై మార్కుల కోసం ఒత్తిడి ఉండబోదని చెప్పారు. ఇక్కడ చదివే విద్యార్థులు బేసిక్ కాన్సెప్ట్ లపై అవగాహన కల్గి ఉండి, వివిధ కోణాల్లో వాటిని నిజ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని కల్గి ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల హంగు ఆర్భాటాలను చూసి వాటిపై మొగ్గు వైపు చూపుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో పదవ తరగతి ఫలితాలు చూస్తే నర్మెట్ట ఉన్నత పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటి ఎక్కువ సీట్లు సాధించారని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కంటే బాగా నడిపించవచ్చన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డిని అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవం జరపడం అభినందించదగ్గ విషయం అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల విద్యా శాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ..తమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో ముందుండాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు దాతల సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు కనీస సామర్థ్యాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందుకోసం పాఠశాలలో అన్ని తరగతులకు అదనంగా గంటసేపు విద్య బోధనను అందిస్తున్నట్లు తెలిపారు.పాఠశాలలో గ్రామస్తులు, దాతలు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో అవసరమైన సదుపాయాలను సమకూర్చుతున్నట్లు తన నివేదికలో వెల్లడించారు. అలాగే చిన్న కోడూరు మండల విద్యాశాఖ అధికారి యాదవరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ప్రత్యేక తరగతులను నిర్వహించడం అభినందనీయమన్నారు. నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక అవగాహన అలవరుచుని సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తారని చెప్పారు. పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంకాల జ్యోతి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ,గణపతి,ప్రభాకర్ రెడ్డి.

# ఉపాధ్యాయ సమస్యల పట్ల అవగాహన కలిగిన వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలి

## – రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కృష్ణ



**సిద్దిపేట, ఫిబ్రవరి 23:** ఉపాధ్యాయ సమస్యల పట్ల మంచి అవగాహన గలిగిన, పరిష్కారం చేయగలిగిన ఓర్పు నేర్పు కలిగిన వంగ మహేందర్ రెడ్డి గెలిపించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ కోరారు.మహేందర్ రెడ్డి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడిగా ఎన్నిక అయితే ముఖ్యంగా ప్రభుత్వరంగ ఉపాధ్యాయులు అధ్యాపక ఆచార్యులు కె జీ బీ వీ తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. అన్ని విషయాలు అలోచించి మా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ మద్దతు ప్రకటించామని తెలిపారు.వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పోలింగ్ ఏజెంట్లకు మరియు బూత్ ఇన్చార్జిలకు ఎమ్మెల్సీ ఓటింగ్ విధానం పై సూచనలిచ్చిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**ఆదిలాబాద్ :** పట్టణంలోని ఆయుష గార్డెన్స్ లో ఈరోజు ఆదిలాబాద్ మరియు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటింగ్ విధానం పై పలు సూచనలు ఇచ్చారు. రాబోయే మూడు రోజులు భారతీయ జనతా పార్టీ



కార్యకర్తలకు పరీక్షా సమయమని, అందరూ కష్ట పడి భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులైన శ్రీ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ మల్కా కొమరయ్య గారి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ ఎంపి శ్రీ గోడం నగేష్, ఆదిలాబాద్ శాసన సభ్య లు శ్రీ పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, ధోని శ్రీశైలం, రితేష్ రాథోడ్ మరియు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఔషధాలు తీసుకునే వారికి అలర్ట్..

## 84 బ్యాచ్‌ల మందులు విఫలం..

మీరు ఎల్లప్పుడూ ఔషధాలు తీసుకుంటున్నారా. అయితే జాగ్రత్త. ఎందుకంటే ఇటీవల ప్రభుత్వ తనిఖీల్లో 84 బ్యాచ్‌ల మందులు విఫలమయ్యాయి. వాటిలో కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఎసిడిటీ సహా పలు వ్యాధుల మందులు ఉండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం మార్కెట్‌లో లభించే పలు రకాల మందులు అనేక మంది ప్రాణాలతో ఆడుకుంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల ప్రభుత్వ విచారణలో 84 బ్యాచ్‌ల మందులు విఫలమయ్యాయి. వీటిలో ఎసిడిటీ, కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఇన్ఫెక్షన్ వంటి వ్యాధులకు సంబంధించిన మందులు కూడా ఉన్నాయి. ప్రతిరోజూ మిలియన్ల మంది ప్రజలు ఈ మందులను ఉపయోగిస్తుండటం విశేషం. కానీ అవి రోగాన్ని నయం చేసే బదులు, మీ ఆరోగ్యాన్ని మరింత పాడు చేస్తాయని అంటున్నారు.పలు రకాల మందులు.. దేశంలోని ఔషధాల నాణ్యతను పర్యవేక్షించే సంస్థ CDSCO (సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) ప్రతి నెలా మార్కెట్ నుంచి పలు రకాల మందుల నమూనాలను సేకరించి వాటిని పరీక్షిస్తుంది. ఆ క్రమంలో ఔషధాలు సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే, అది "నాణ్యత లేని నాణ్యత" (NSQ)గా ప్రకటిస్తుంది. ఈ క్రమంలోనే డిసెంబర్ 2024 నివేదిక ప్రకారం 84 బ్యాచ్‌ల మందులు



లోపభూయిష్టంగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో అనేక సాధారణ వ్యాధులకు ఇచ్చిన మందులు కూడా ఉన్నాయి.

### చెడు మందులను ఎలా గుర్తిస్తారు?

ప్రభుత్వం సేకరించిన మందుల నమూనాలను మొదట ల్యాబ్‌లో పరీక్షిస్తారు. ఆ తర్వాత ఔషధం నాణ్యత పరీక్షలో విఫలమైతే, అది NSQ గా ప్రకటించబడుతుంది. చాలా సార్లు మందులు సరైన పరిమాణంలో అవసరమైన మూలకాలను కలిగి ఉండవు. కొన్నిసార్లు వాటిలో విషపూరిత రసాయనాలు కూడా వెలుగులోకి వస్తాయి. ఇవి మన ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### మరింత కఠినంగా నిబంధనలు

CDSCO ఇప్పుడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల ప్రకారం కొత్త నిబంధనలను రూపొందించింది. ప్రతి ఇన్‌స్పెక్టర్ ప్రతి నెలా కనీసం 10 నమూనాలను సేకరించాల్సి ఉంటుంది. వీటిలో 9 మందులు, 1 వైద్య పరికరం లేదా కాస్మెటిక్ ఉత్పత్తి. ఈ చర్యల ద్వారా నాసిరకం మందులను త్వరగా గుర్తించవచ్చు. ఇది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మరింత మంచి నిర్ణయమని చెప్పవచ్చు.

### మనం ఏం చేయాలి?

ఇలాంటి క్రమంలో మీరు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన కంపెనీ నుంచి మాత్రమే మందులను తీసుకోవాలి. ఔషధాలు తీసుకునే సమయంలో గడువు తేదీని తప్పనిసరిగా చెక్ చేయాలి. దీంతోపాటు వైద్యుల సలహా లేకుండా ఎలాంటి మందులు తీసుకోవద్దు. ఔషధం తీసుకున్న తర్వాత మీకు ఏదైనా సమస్య అనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# నెలకు రూ. 99కే రీఛార్జ్ ప్లాన్..

## జియో, ఎయిర్‌టెల్‌కు గట్టి సవాల్

ప్రభుత్వ టెలికాం సంస్థ BSNL ప్రైవేట్ కంపెనీలకు సవాల్ విసురుతోంది. ఈ క్రమంలో వినియోగదారుల కోసం తక్కువ ధరలకే రీఛార్జ్ ప్లాన్లను ప్రకటిస్తూ ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రవేశపెట్టిన బెస్ట్ ప్లాన్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం.భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ( BSNL) టెలికాం రంగంలో ప్రత్యర్థి సంస్థలకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో వినియోగదారుల కోసం తక్కువ ధరలకే కొత్త ప్లాన్‌లను ప్రవేశపెడుతూ ఆకట్టుకుంటోంది. ఇటీవల BSNL ప్రవేశపెట్టిన 365 రోజుల రీఛార్జ్ ప్లాన్ రూ. 1198కి అందుబాటులో ఉంది. ఇది వినియోగదారులకు అద్భుతమైన సేవలను అందిస్తోంది. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

### 365 రోజుల ప్లాన్

BSNL రూ. 1198 రీఛార్జ్ ప్లాన్ 365 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. అంటే నెల చొప్పున చూస్తే కేవలం రూ. 99.83 మాత్రమే ఖర్చు అవుతుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతి నెలకు అన్ని నెట్‌వర్క్‌లకు 300 నిమిషాల కాలింగ్ సౌకర్యాన్ని పొందుతారు. ఇది దేశవ్యాప్తంగా రోమింగ్ సౌకర్యాన్ని కూడా



అందిస్తుంది. దీంతోపాటు ప్రతి నెలా 3GB డేటా కూడా అందించబడుతుంది. అంటే మొత్తం ఏడాది పొడవునా 360 డేటాను వినియోగించుకోవచ్చు. ఇది పరిమిత డేటా వినియోగంపై ఆధారపడిన వారికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది.

### SMSలు కూడా..

దీంతోపాటు ఈ రీఛార్జ్ ప్లాన్‌లో ప్రతి నెలా 30 ఉచిత SMSలను కూడా పొందుతారు. అంటే మొత్తం 360 BSNL లను వినియోగదారులు పొందవచ్చు. ఇది గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులకు లేదా BSNL సేవలను ఉపయోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి, తక్కువ డేటాను వినియోగించే వారికి ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కాబట్టి ఈ ప్లాన్ అనేక మందికి ఉపయోగకరంగా మారనుంది. ఈ క్రమంలో ప్రైవేట్ సంస్థలతో పోలిస్తే BSNL ప్లాన్‌లు తక్కువ ధరకు ఉండటంతో అనేక మంది వీటివైపే మక్కువ చూపిస్తున్నారు.


### BSNL ఇతర ప్లాన్‌లు

BSNL తన వినియోగదారుల కోసం రూ. 411, రూ. 1515 ధరలతో రెండు కొత్త బడ్జెట్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. రూ. 411 ప్లాన్ 90 రోజుల చెల్లుబాటును అందిస్తుంది. దీనిలో అపరిమిత కాలింగ్ సౌకర్యంతోపాటు ప్రతి రోజు 2 జీబీ డేటా లభిస్తుంది. ఇక రూ. 1515 ప్లాన్ 365 రోజుల పాటు అపరిమిత కాలింగ్, రోజుకు 2GB హై స్పీడ్ డేటా, రోజుకు 100 SMSలు వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ కొత్త ఆఫర్లు కూడా ప్రైవేట్ టెలికాం సంస్థలకు సవాలుగా మారుతున్నాయి.

# మన శరీరంలో మనకు తెలియని కొత్త అవయవాలు..

## ఇంటర్ స్టిటియమ్, మిసెంటరీ

మన శరీరంలో కళ్లు, ముక్కు, నోరు, గుండె, కాలేయం, కిడ్నీలు.. ఇలా ఎన్నో అవయవాలు ఉన్నాయని మనకు తెలుసు. కానీ ఇప్పటివరకు మనం గుర్తించని, గమనించినా అవయవంగా పరిగణించని కొత్త అవయవాలూ ఉన్నాయని మీకు తెలుసా? ఇటీవల శాస్త్రవేత్తలు అలాంటి రెండు అవయవాలను గుర్తించారు. జీర్ణవ్యవస్థలో భాగంగా ఉండే మిసెంటరీ (%వీవంవత్‌వతీఎ%) ఒక స్వతంత్ర అవయవమని ఐర్లాండ్ కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లిమరిక్ శాస్త్రవేత్త కెల్విన్ కొఫె జనవరి నెలలో ప్రకటించగా.. తాజాగా ఇంటర్ స్టిటియంగా పిలుస్తున్న ఓ అవయవ వ్యవస్థను అమెరికాలోని న్యూయార్క్ యూనివర్సిటీ లాంగాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ కు చెందిన శాస్త్రవేత్తలు గుర్తించారు. కొత్తగా గుర్తించిన ఈ అవయవం ఎక్కడో ఓ మూలన ఉండేదికాదు.. శరీరమంతటా విస్తరించి ఉండేది కావడం గమనార్హం. మరి వైద్యారోగ్య సాంకేతికత ఇంతగా అభివృద్ధి చెందిన దశలోనూ మనలో మనకు తెలియని అవయవాలు వుండడం చిత్రం కదా.. మరి ఈ అవయవాల గురించి తెలుసుకుందాం...ఎప్పుడో గుర్తించినా అవయవంగా పరిగణించని మిసెంటరీమన జీర్ణ వ్యవస్థలో చిన్న పేగులకు అనుసంధానంగా ఉండే భాగం మిసెంటరీ. ఈ భాగాన్ని కొన్ని వందల ఏళ్ల కిందే గుర్తించినా.. దానిని ప్రత్యేక అవయవంగా గుర్తించలేదు. చిన్నపేగులు, పెద్దపేగులను, పొట్టలోని ముందు భాగాన్ని అనుసంధానిస్తూ ఉండే ఈ అవయవం జీర్ణ వ్యవస్థను ఆవరించి ఉంటుంది. దీనిపై దాదాపు ఆరేళ్లపాటు పరిశోధన చేసిన పరిశోధకుడు కెల్విన్ కొఫె.. మిసెంటరీ స్వతంత్రంగా పనిచేసే వేరే అవయవంగా పలు ఆధారాలను గుర్తించారు. తన పరిశోధన వివరాలతో 'ది లాన్సెట్' మెడికల్ జర్నల్ లో వ్యాసం కూడా రాశారు.కడుపు, జీర్ణ వ్యవస్థ పనితీరు, వ్యాధులపై ప్రభావంసాధారణంగా మనం ఏదైనా వ్యాధితో బాధపడుతుంటే.. సంబంధిత అవయవం పనితీరు దెబ్బతినడంగానీ, ఏదైనా వ్యాధికి లోనవడం గానీ జరుగుతుంది. జీర్ణ వ్యవస్థలో మిసెంటరీని కొత్త అవయవంగా గుర్తించడం, దాని పనితీరు




కొంత విభిన్నంగా ఉన్నట్టు తెలుస్తుండటం నేపథ్యంలో.. జీర్ణ వ్యవస్థ పనితీరు, పొట్టకు సంబంధించిన వ్యాధులపై ప్రస్తుతం ఉన్న అవగాహన మారిపోయే అవకాశముందని కెల్విన్ కొఫె చెబుతున్నారు. మిసెంటరీ చేసే పనిమీద ఇంకా పూర్తి స్పష్టత రాలేదని.. మరికొంత పరిశోధన చేయాల్సి ఉందని అంటున్నారు. మిసెంటరీ అంతర్గత నిర్మాణాన్ని పూర్తిగా పరిశీలించామని తెలిపారు.విభిన్న అవయవం ఇంటర్ స్టిటియం వైద్య శాస్త్రంలో పెను మార్పులకు కారణమయ్యే అవకాశమున్న అవయవం 'ఇంటర్ స్టిటియం'. ఇది శరీర కణజాలాలు, అవయవాల మధ్య వివిధ రకాలైన ద్రవ పదార్థాలతో నిండి.. వాటిని రవాణా చేసేందుకు వీలుగా, పూర్తిగా అనుసంధానమై ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. శరీరంలో చర్మం కింద, జీర్ణవ్యవస్థలో, ఊపిరితిత్తులు, మూత్రపిండ వ్యవస్థలలో, కండరాల చుట్టూరా ఈ ఇంటర్ స్టిటియమ్ అవయవ వ్యవస్థ ఉంటుందని పరిశోధనకు నేతృత్వం వహించిన పథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ నీల్ థైస్ వెల్లడించారు. దీనికి సంబంధించి సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్ లో పరిశోధనా వ్యాసాన్ని ప్రచురించారు.కణజాలాల మధ్య హైవేలుగా..సాధారణంగా కణజాలాల మధ్య ఉండే ఖాళీల్లో కొల్లాజెన్ ప్లాస్మా స్థితి (అంటే ద్రవ స్థితి, ఘన స్థితులకు మధ్యలో ఉండే స్థితి)లో ఉంటుందని శాస్త్రవేత్తలు ఇప్పటివరకు భావించేవారు. కానీ ఆ ఖాళీలు ప్లాస్మా వంటి స్థితి కాకుండా పూర్తిగా ద్రవాలు ప్రవహించే హైవేల వంటి నిర్మాణాలని తాజాగా గుర్తించారు. శరీరంలో కీలకమైన పలు రకాల ప్రొటీన్లు, ఇతర రసాయన పదార్థాలు ఈ ఇంటర్ స్టిటియమ్ ద్వారా ప్రవహిస్తున్నాయని నిర్ధారించారు. ఈ నిర్మాణాలు సాధారణ మైక్రోస్కోపిక్ స్లైడ్లపై కనిపించకపోవడంతో ఇంతకాలం గుర్తించలేకపోయారని డాక్టర్ నీల్ థైస్ చెప్పారు. తాము ఈ కణజాలాన్ని అతిసన్నని ముక్కలుగా కత్తిరించి.. వివిధ రసాయనాలు, రంగులతో కలిపి అత్యాధునిక ఇమేజింగ్ టెక్నాలజీతో పరిశీలించినప్పుడు.. ఇంటర్ స్టిటియం మార్గాలను గుర్తించామని తెలిపారు. అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది..శరీరంలో కొత్తగా ఇంటర్ స్టిటియం వ్యవస్థను గుర్తించిన నేపథ్యంలో.. శరీరంలో పలు రకాల సమస్యలు, వ్యాధులకు సంబంధించి సరికొత్త పరిశోధనలు జరిగే అవకాశముందని డాక్టర్ నీల్ థైస్ చెప్పారు. ముఖ్యంగా శరీరంలో కేన్సర్ ఒక చోటి నుంచి మరో చోటికి విస్తరించే అంశానికి సంబంధించి కచ్చితమైన వాస్తవాలు వెలుగు చూసే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా మనం వినియోగించే ఔషధాల పనితీరు కూడా ఈ వ్యవస్థ వల్ల ప్రభావితం అవుతుందని పేర్కొన్నారు.

# సీఎం సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి పరిశీలించిన కవ్వంపల్లి




**శంకరపట్నం/ ఫిబ్రవరి 23 :**రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం కరీంనగర్ లో పాల్గొననున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితర నాయకులతో కలిసి సీఎం సభ జరిగే ఎస్సారార్ కళాశాల మైదానానికి వెళ్లి సభ ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. సభావేదిక,వేదికపై ఆశీనులయ్యే అతిథులకు ఆసనాల ఏర్పాటు,సభకు విచ్చేసే పట్టభద్రులు,పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా కుర్చీలు,మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అందరూ ఆసాంతం వినేలా మొరాయింపులు లేని మంచి మైక్ సెట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

# బరువు పెరగటానికి ప్రధాన కారణాలివే.. తెలుసుకోండి!



బరువు పెరగటానికి కారణాలివే తగినంత వ్యాయామాన్ని చేయకపోవడం, తక్కువ కదలడం, నిద్రలేమి వంటి సమస్యలు మన బరువు పెరగడానికి కారణాలుగా మారుతున్నాయి. అంతేకాదు అతిగా తినడం, తినకూడని ఆహారాలను తినడం, కార్బోహైడ్రేడ్లు ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం, శరీరానికి కావాల్సిన ప్రోటీన్ తీసుకోకపోవడం, కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మన బరువు పెరగడానికి కారణంగా చెప్పవచ్చు.హార్మోన్ మార్పులు కారణంగా బరువు పెరిగే అవకాశం కొంతమందిలో వయస్సు పెరిగే కొద్దీ జీవక్రియ మందగించి బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక మరికొంతమందిలో హార్మోన్ మార్పులు కారణంగా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. హార్మోన్ల మార్పులు, పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్, హైపోథైరాయి డిజం వంటివి కూడా మన బరువు పెరగడానికి ప్రధానమైన కారణాలుగా చెప్పవచ్చు. సరిగా నిద్ర లేకపోవడం మన బరువును అమాంతం పెంచేస్తుంది. మానసిక స్థితి కూడా బరువు పెరగటానికి కారణం విపరీతమైన పని ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన, నిరాశ వంటి మానసిక స్థితి కూడా మన బరువు పెరగడానికి కారణమవుతుంది. కొంతమందిలో జెనెటికల్ గా తల్లిదండ్రుల నుండి వచ్చాయి. ఈ లక్షణాలు కూడా బరువు పెరగడానికి కారణం అవుతుంది. జనన నియంత్రణ మాత్రలు వేసుకోవడం, కార్డికో స్టెరాయిడ్స్ ను ఉపయోగించడం కూడా మన బరువు పెరగడానికి కారణం అవుతుంది.కొన్ని రకాల మందులు కూడా బరువును పెంచేస్తాయి మధుమేహం చికిత్సకు ఉపయోగించే కొన్ని మందులు కూడా మన బరువును అమాంతం పెంచేస్తాయి. ఎక్కువ క్యాలరీలు తీసుకునే వారిలో మాత్రమే కాదు డైట్ పేరుతో సరైన సమయానికి సరైన ఆహారాన్ని తీసుకోని వారిలో కూడా బరువు పెరిగే సమస్య ఉంటుంది. శరీరంలోని అంతర్లీన పరిస్థితులు, శారీరక మార్పులు వంటివి కూడా బరువు పెరగడానికి కారణం అవుతాయి.

# ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో భయంకర పరిస్థితి



**శ్రీశైలం SLBC Tunnel :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో భయానక పరిస్థితులు ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు కొనసాగుతోన్న సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పర్యవేక్షిస్తున్నారు. లోకో ట్రైన్‌లో సొరంగం లోపలికి వెళ్లి వచ్చిన తర్వాత మంత్రి జూపల్లి మీడియాకు టన్నెల్ లోపలి పరిస్థితిని వివరించారు.సొరంగంలో నీరు, బురద తోడేసే పనులు కొనసాగుతున్నాయని మంత్రి జూపల్లి తెలిపారు. సొరంగంలోకి ఆక్సిజన్ పంపుతున్నట్లు చెప్పారు. సహాయక బృందాలు శనివరాం రాత్రి నుంచి నిరంతరాయంగా పనిచేస్తున్నాయని జూపల్లి చెప్పారు. రెస్క్యూ టీంలు టన్నెల్ బోర్ మిషన్‌కు వెళ్లాయని తెలిపారు. అయితే, టన్నెల్ లోపల పరిస్థితి భయంకరంగా ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. నీటి ఉధృతికి బోరింగ్ మిషన్ కొట్టుకొచ్చిందన్నారు. అవసరమైన యంత్రాలు లోపలికి తీసుకెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.లోపల చిక్కుకున్న వారి నుంచి ఎలాంటి శబ్ధాలు రావడం లేదని మంత్రి జూపల్లి తెలిపారు. కార్మికుల విషయంలో పరిస్థితి ఆశాజనకంగా లేదన్నారు. అయినా, వారిని కాపాడేందుకు చివరి వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.కాగా, ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలో నిమగ్నమయ్యాయి. మరోవైపు, సింగరేణి ఇంజినీర్లు, రెస్క్యూ టీంలు కూడా చేరుకున్నాయి.కేంద్ర ప్రభుత్వం కూడా సొరంగంలో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వానికి అన్ని విధాలా సహాయం చేస్తామని ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ బలగాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. ఇప్పుడు భారత నావికా దళం కూడా సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమైంది.

# పెళ్లి పీటల నుంచి పరీక్ష కేంద్రానికి.. మమత విశేషం



**చిత్తూరు** :ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్న సందర్భంలో, చిత్తూరు జిల్లాకు చెందిన మమత అనే యువతి తన పట్టుదలతో అందరిని ఆశ్చర్య పరిచింది. ఆమె పెళ్లి పీటల నుంచి నేరుగా తిరుపతి పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి చేరుకుంది. ఈ ప్రత్యేక ఘటనలో మమత వివాహం అనంతరం ఎక్కడా సమయం కోల్పోకుండా, తన పెళ్లి దుస్తుల్లోనే పరీక్షకు హాజరైంది. పెళ్లి తర్వాత పరీక్షకు సిద్ధం కావడం .. ఇతర అడ్డంకులను అధిగమించడంలో ఈ యువతి ప్రదర్శించిన శ్రద్ధ , సంకల్పాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. మమత మాట్లాడుతూ "పెళ్లి తర్వాత కూడా నా విద్య, నా లక్ష్యాలను పక్కన పెట్టకుండా కొనసాగించాలని అనుకుంటున్నా.. అందువల్ల ఎప్పటికప్పుడు అన్ని అడ్డంకులను ఎదుర్కొని, పరీక్షకు హాజరయ్యాను," అని చెప్పింది. ఈ క్రమంలో, మమత పట్టుదల చూసి పరీక్ష కేంద్రంలో పలువురు అభినందనలు తెలిపారు. ఆమె చర్య యువతులకు ప్రేరణగా మారింది, సమయం, పరిస్థితులు ప్రతిసారీ మారినా, సమర్థత, పట్టుదల ఉంటే ఏ పని సాధించగలమని ఈ ఘటనద్వారా అర్తమవుతోంది. అతిపెద్ద సవాళ్లను ఎదుర్కొని తన లక్ష్యాన్ని సాధించడానికి ఆమె చూపించిన నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసించారు.

# కోవిడ్-19 తరహాలోనే కొత్త వైరస్... చైనా వైరాలజిస్ట్ షాకింగ్ వ్యాఖ్యలు!




**చైనా** :గతంలో వూహాన్ పరిశోధన కేంద్రం నుంచే కోవిడ్-19 కి కారణమయ్యే కరోనా వైరస్ లీక్ అయ్యిందనే ఆరోపణలు ఉన్న సంగతి తెలిసి ందే. ఈ క్రమంలో... హాంకాంగ్ లోని జపసీన్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాల్లో 'హెచ్.కే.యూ5 కరోనా వైరస్' అనే కొత్త రకాన్ని గుర్తించారు. ఈ సమయంలో దీనికి సంబంధించి షాకింగ్ విషయాలను చైనా వైరాలజిస్టులు వెల్లడిం చారు. అవును... తాజాగా హాంకాంగ్ లోని గబ్బిలాలలో 'హెచ్.కే.యూ5 కరోనా వైరస్' అనే కొత్త రకాన్ని గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో గబ్బిలాలపై విస్తృత పరిశోధనల కారణంగా "బ్యాట్ ఉమెన్" గా పేరు తెచ్చుకున్న ప్రముఖ వైరాలజిస్ట్ షి జెంగ్లీ కనుగొన్న ఈ వైరస్ కు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... మానవుల్లోని యాంజియోటెన్సిన్ కన్వర్టింగ్ ఎంజైమ్ లోకి (ఎస్2) కొత్త వైరస్ చొచ్చుకుని వెళ్లగలదని.. సార్స్ కోవ్ - 2 వైరస్ స్వీకర్తగా ఇదే ఎంజైమ్ పని చేసిందని.. అది మానవ కణాలపై ప్రభావం చూపించి కోవిడ్-19 కి కారణమైంది ఇదేనని వైరాలజిస్టులు వెల్లడించారు. ఇది మెబెకోవైరస్ ఉపజాతి నుంచి వచ్చిందని చెబుతున్నారు. ఇదే సమయంలో... ప్రాణాంతకమైన మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ (మెర్స్) కు కారణమయ్యే వైరస్ కూడా ఈ ఉపజాతికి చెందినదే కాగా.. ఈ వైరస్ మానవ యాంజియోటెన్సిన్ కన్వర్టింగ్ ఎంజైం (ఏస్2)తో బంధం ఏర్పరచుకుంటుంది. సరిగ్గా ఇలాగే కోవిడ్-19కి కారణమయ్యే సార్స్ కోవ్-2 వైరస్ కూడా మానవ కణాలకు సోకుతుందని వెల్లడించారు! అదేవిధంగా... అది గబ్బిలాల్లోని ఏస్2 నే కాకుండా మానవుల్లోని ఏస్2ను ఉపయోగించుకుందని.. గబ్బిలాల నుంచి తీసిన వైరస్ శాంపిళ్లను ఐసోలేట్ చేసినప్పుడు అవి మానవుల్లోని కణాలకు ఇన్ ఫెక్ట్ అయ్యాయని.. వాటితో కృత్రిమంగా తయారు చేసిన కణాలకూ వ్యాపించాయని వివరించారు.

# మీ వెహికిల్ 20 ఏళ్లు దాటితే.. ఛార్జీల వాతలకు కేంద్రం కసరత్తు



**హైదరాబాద్** :మీ దగ్గర పాత కారు ఉందా? 20 ఏళ్లు దాటిన టూవీలర్ ఉందా? ఇలా ఉన్న వారికి షాకిచ్చేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన ఛార్జీల వాతలు వేసేందుకు తయారవుతోంది. దీనికి సంబంధించిన వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అయితే.. అధికారికంగా ఇంకా నిర్ణయం తీసుకోలేదు. చర్చల దశలో ఉన్న ఈ ఛార్జీల వివరాలు చూస్తే మాత్రం.. రానున్న రోజుల్లో మోగే మోత ఎంత ఎక్కువగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. 20 ఏళ్లు దాటిన వాహనాలకు భారీగా చార్జీల షాకిచ్చే దిశగా కేంద్రం కసరత్తు చేస్తోంది. ఇరవై ఏళ్ల వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ రెన్యువల్ చార్జీలను సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేశారు. దీని ప్రకారం టూ వీలర్లకు అయితే ఏడాదికి రూ.2 వేలుచొప్పున.. అదే కార్లకు అయితే ఏడాదికి రూ.10 వేల చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానాల ప్రకారం 20 ఏళ్లు దాటిన తర్వాత రెన్యువల్ కోసం వెళితే.. ఐదేళ్ల వరకు మళ్లీ రెన్యువల్ చేసుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. కొత్త విధానం అమల్లోకి వస్తే.. ప్రతి ఏడాది కొత్త ఛార్జీలను చెల్లించి.. రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. 20 ఏళ్లు దాటిన వాహనాలకు ప్రతి ఏడాది ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి.. అక్కడ ఫిట్ నెస్ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. అందులో నెగ్గితేనే.. వాహనాలను రెన్యువల్ చేస్తారు. ఇక.. ఆటో రిక్షాలు.. ఇతర వాహనాల రెన్యువల్ ఛార్జీలను సైతం భారీగా పెంచే దిశగా కేంద్రం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన బైక్ కు ఐదేళ్ల రెన్యువల్ రూ.2 వేలు.. 20 ఏళ్లు దాటితే రూ.5 వేలు ఛార్జీలు ఉన్నాయి. అదే కార్ల విషయానికి వస్తే 15 ఏళ్లు దాటిన కార్లకు ఐదేళ్ల రెన్యువల్ ఫీజు కింద రూ.5వేలు.. 20 ఏళ్లు దాటితే రూ.10 వేలు ఉంది. కొత్త విధానంలో మాత్రం ప్రతి ఏటా ఛార్జీలు చెల్లించాల్సి ఉంది. చూస్తుంటే.. రానున్న రోజుల్లో పాత వాహనాలకు చెల్లించాల్సిన ఛార్జీల షాక్ భారీగా ఉండనుంది.

# మందుబాబులకు అలర్ట్.. ఆ మూడు రోజులు క్లోజ్




**హైదరాబాద్** :తెలంగాణలో మందుబాబులకు భారీ షాక్ తగిలింది. హైదరాబాద్ సిటీ శివార్లలో మూడు రోజులపాటు మద్యం షాపులు బంద్ కాను న్నాయి. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న తరుణంలో.. ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు మద్యం షాపులు మూసి వేయ నున్నట్టు అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 25 ఉదయం 6 గంటల నుంచి ఫిబ్రవరి 27 ఉదయం 6 గంటల వరకు షాపులు క్లోజ్ లో ఉంటాయని ప్రకటించారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి 27న వరంగల్-ఖమ్మం-నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ, మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆ సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఓటర్లను మభ్యపెట్టకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆంక్షలు అమల్లో ఉన్న సమయంలో ఎవరైన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష చేశారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు, మైక్రో అబ్జర్వర్‌ల నియామకం, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సుల గురించి కలెక్టర్లు సీఈవోకు వివరించారు. మద్యం దుకాణాలు బార్‌లు, క్లబ్బులు మూసి వేయనున్నారు.

# పగటిపూటనే దొంగతనాలు.. ఈ వెరైటీ దొంగ క్రైం కథ ఇదీ



**బెంగళూరు:** దొంగతనాలంటే సాధారణంగా రాత్రి వేళల్లోనే జరుగుతా యనుకుంటాం. చీకట్లో, ఎవరూ గమనించని సమయంలో దొంగలు తమ పని తీరుస్తారు. కానీ బెంగళూరుకు చెందిన ఓ దొంగ మాత్రం అందరి కంటే భిన్నం. "నా రూటే సపరేటు!" అంటూ దొంగతనాలను రాత్రి కాకుండా పగటి పూటలోనే చేసే వెరైటీ దొంగ సుహాన్ ఖాన్ చివరకు పోలీసుల చేతిలో చిక్కాడు. సుహాన్ ఖాన్ తన దొంగతనాలకు ముందుగా పూర్తిగా పరిశీలన జరిపి, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని ఖచ్చితంగా అంచనా వేసేవాడు. ఈ తరహాలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో కూడా పలు దొంగతనాలు చేశాడు. అతడు కేవలం నగలు, డబ్బును దొంగిలించడం మాత్రమే కాకుండా, తన దొంగతనానికి మరొక మెరుగులు దిద్దాడు. దొంగిలించిన బంగారాన్ని కరిగించి, బంగారు బిస్కెట్లుగా మార్చి విక్రయించే పద్ధతిని అవలంబించాడు. -పెనుకొండ దొంగతనంతో అసలు మర్మం బయటకు..ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని నారాయణమ్మ కాలనీలో జనవరిలో జరిగిన ఓ భారీ దొంగతనం కేసులో పోలీసులు విచారణ చేపట్టారు. ఆ దొంగతనంలో దాదాపు 470 గ్రాముల బంగారం మాయం కాగా, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితుడిని వెతుకుతుండగా, ఫిబ్రవరి 13న కర్ణాటక రాష్ట్రం తుమ్మకూరు వద్ద సుహాన్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. -రేచీకటి సమస్యతో వెరైటీ దొంగతనం! పోలీసులు సుహాన్ ఖాన్‌ను విచారించగా, తనకు రేచీకటి సమస్య ఉందని తెలిపాడు. అందుకే రాత్రివేళ దొంగతనాలు చేయడం తనకు కుదరదని, అందుకే పగటి పూటల్లోనే తన పని ముగించేస్తాడని ఒప్పుకున్నాడు. తాను దొంగతనానికి పాల్పడిన బంగారాన్ని కరిగించడానికి ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో మెటీరియల్స్ కొనుగోలు చేసినట్లు కూడా పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. - 29 లక్షలకు బంగారం విక్రయంపెనుకొండలో దొంగిలించిన 470 గ్రాముల బంగారాన్ని బిస్కెట్లుగా మార్చి దాదాపు రూ.29 లక్షలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాదు ఫిబ్రవరి 3న చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతంలో కూడా మరో ఇంట్లో బంగారం దొంగిలించినట్లు అంగీకరించాడు. పోలీసులు నింది తుడి వద్ద నుండి 350 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకు న్నారు. సుహాన్ ఖాన్‌పై పలు కేసులు నమోదయ్యాయి. అతని మోసాలకు సంబంధించి మరిన్ని వివరాలు పోలీసులు తవ్వుకు ంటున్నారు. ఇంత పక్కా ప్లాన్ తో దొంగతనాలు చేసే దొంగ పోలీసులకు చిక్కడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వెరైటీ దొంగ కథనం చూస్తే, దొంగతనం చేసే వాళ్లలో కూడా ఎంత వెరైటీ ఉండొచ్చో అర్థమవుతుంది!

# గుడ్ న్యూస్.. వేతనాలు 9.2శాతం పెరుగుతాయట..!




**అమెరికా** :ప్రైవేట్ ఉద్యోగాల పరిస్థితి దారుణంగా తయారైంది. ఏ రంగాన్ని చూసినా జీతాలు పెరగడం లేదని నొచ్చుకునేవారే ఎక్కువయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి తయారైంది. ఇప్పుడంతా గ్లోబల్ ఎకానమీ కాబట్టి ఎక్కడ ఏం జరిగినా ఆ ప్రభావం ఇతర దేశాలపై కూడా పడుతోంది. పశ్చిమాసియాలో అనిశ్చితి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతూ ఉండటం, ట్రంప్ నిర్ణయాలు..ఇలా వివిధ అంశాలు మార్కెట్ ను ప్రభావితం చేస్తున్నాయి. ఆ ఎఫెక్ట్ ఉద్యోగుల వేతనాలపై పడుతోంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు, వృద్ధిరేటు తగ్గుతున్న నేపథ్యంలోనూ ఈ ఏడాది భారత్ లో వేతనాలు సగటున 9.2శాతం పెరగనున్నాయని అంతర్జాతీయ ప్రొఫెషనల్ సేవల సంస్థ ఏఆన్ పీఎల్ సీ అంచనా వేస్తోంది. 2023 వేతన పెంపు సగటు 9.3శాతంగా నమోదైందని తెలిపింది. దేశంలోనే 45 రంగాలకు చెందిన 1,400కు పైగా కంపెనీల నుంచి వివరించి సేకరించి రూపొందించిన నివేదిక ప్రకారం..-2022 నుంచీ వేతన ఇంక్రిమెంట్లలో తగ్గుదల ధోరణి కనిపిస్తోంది. ఆ సమయంలో 'గ్రేట్ రిజిగ్నేషన్' ప్రభావంతో వేతనాలు సగటున 10.6శాతం పెరిగాయి. 2024లో మొత్తం మీద సిబ్బంది వలసల రేటు 17.7శాతానికి పరిమితమైంది. 2023లోని 18.7శాతం, 2022లో నమోదైన 21.4శాతంతో పోలిస్తే ఇది తక్కువే.
-అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలు, అమెరికా వాణిజ్య విధానాల ప్రభావం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, జనరేటివ్ ఏఐ ప్రగతిలో వేగవంతమైన మార్పులు తదితరాలు వేతన పెంపు తగ్గడానికి కారణంగా నిలుస్తున్నాయి. అయినా కూడా భారత ఆర్థిక వ్యవస్థ మూలాలు స్థిరంగా ఉండటంతో, వేతన పెంపు వృద్ధిలో తగ్గుదల ఎక్కువగా ఏమీ లేదు. -ఇంజినీరింగ్ డిజైన్ సర్వీసెస్, వాహన తయారీ బడ్జెటింగ్ విభాగాల్లో 10.2శాతం వేతన పెంపు కనిపించనుంది. బ్యాంకింగేతర కంపెనీల్లో 10శాతం మేర వేతనాలు పెరగొచ్చు. -ఏఐ ఆధారిత వినూత్నతను అందిపుచ్చు కుంటూ కంపెనీలు స్థిర వృద్ధిని కొనసాగించవచ్చని ఏఆన్ సంస్థ పేర్కొంది. ఏదేమైనా భారత్ లో వేతనాలు పెరిగే అవకా శం ఉండటం ఉద్యోగులుకు పెద్ద ఊరటే.
ఇప్పటికే తడిసి మోపె డవుతున్న ఖర్చులతో నానా కష్టాలు పడుతున్న ఉద్యో గులకు ఇది శుభవార్తే అని చెప్పవచ్చు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు లేకపోవడంతో లక్షలాది మంది ప్రైవేట్ రంగాన్ని ఆశ్ర యిస్తుండటం..అక్కడ వేతనాలు తక్కువగానే ఉండటం యు వతకు నిరాశే ఎదురవుతోంది. ఎన్నో అనిశ్చితి పరిస్థితుల మధ్య వేతనాల పెంపు నివేదికలు రావడం ఉద్యోగులకు సంతోషాన్ని ఇచ్చేదే.

# జగన్ బ్లడ్‌లో భయం లేదు బాబాయి సర్టిఫికెట్




**గుంటూరు:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సోమవారం(ఫిబ్రవరి 23) నుంచి జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశా లకు హాజరవుతున్న విషయం తెలిసిందే. అయితే.. జగన్ అసెంబ్లీకి వెళ్లే విషయంపై పలు మీడియా ఛానెళ్లలో కొన్ని కథనాలు వచ్చాయి. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హెచ్చరించిన కారణంగానే జగన్ అసెంబ్లీకి వెళ్తున్నారని.. లేకపోతే.. పులివెందులకు ఉప ఎన్నికవస్తుందని.. అందుకే ఆయన సభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. సోషల్ మీడియాలోనూ కథనాలు వచ్చాయి. వీటిపై తాజాగా జగన్ బాబాయి, వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగన్ ఎవరికో భయపడి సభకు వెళ్తారని కొందరు కథలు అల్లుతున్నారు. అవి నిజం కాదు. జగన్ బ్లడ్‌లో భయం అనేదే లేదు. ఉంటే.. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చే వారు కాదు అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అయినా కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ముఖ్యంగా మిర్చి రైతులకు గిట్టుబాట ధర పలకడం లేదన్నారు. దీనిపై జగన్ ఇప్పటికే గుంటూరులో పర్యటించి రైతులను ఓదార్చారని తెలిపారు. ఇక, సూపర్ సిక్స్ హామీలు.. కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయని వైవీ చెప్పారు. వీటన్నింటిపైనా సభలో ప్రశ్నించేందుకు జగన్ రెడీ అయ్యారని.. అందుకే సభకు వెళున్నారని వైవీ సుబ్బారెడ్డి తేల్చి చెప్పారు. అయితే.. ఎన్ని రోజులు సభకు వెళ్తారు? కేవలం తొలి రోజు మాత్రమే వెళ్లి వస్తారా? అనే దానిపై మాత్రం మీరే చూస్తారు కదా! వైవీ నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. భద్రత ఏదీ? జగన్ కు జడ్ం భద్రత కల్పించాల్సి ఉందని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. కానీ, కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి.. జగన్‌కు ఇవ్వాల్సిన భద్రతను ఇవ్వడం లేదన్నారు. ఇటీవల గుంటూరులో పర్యటించినప్పుడు కనీసం ఒక్క కానిస్టేబుల్‌ను కూడా పంపించలేదని వైవీ తెలిపారు. దీనిపై కేంద్రానికి తాము ఫిర్యాదు చేసినట్టు వివరిం చారు. కేంద్రం నుంచి సరైన సమాధానం వస్తుందని ఆశిస్తు న్నామన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని కూడా జగన్ ప్రస్తావి స్తారని తెలిపారు. సమస్యల ప్రస్తావన కోసమే జగన్ సహా పార్టీ ఎమ్మెల్యేలు ఆయన వివరించారు.

# ట్రంప్ వ్యాఖ్యలు ఆందోళనకరమన్న జైశంకర్



**అమెరికా** :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎన్నికలపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.. భారత ఎన్నికల్లో అమెరికా నిధులు వెచ్చించారన్న ఆరోపణలతో ఆయన విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు తీవ్ర కలవరపాటుకు గురిచేశాయని, భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళన కలిగిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. - జైశంకర్ స్పందన ఇదీజైశంకర్ మాట్లాడుతూ "ట్రంప్ వ్యాఖ్యలు మనకు ఆందోళన కలిగించే అంశమే. భారత ఎన్నికలు దేశీయ వ్యవహారం. ఎవరైనా ఏవైనా ఆరోపణలు చేస్తే, అవి ఆధారాలపై ఉండాలి. నిధుల అంశంపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం. అన్ని వివరాలను సేకరించిన తర్వాత దీనిపై మరింత స్పష్టత ఇస్తాం" అని తెలిపారు. - ట్రంప్ ఆరోపణలు ఇవీట్రంప్ తన ఓప్రల్ ప్రచారంలో మాట్లాడుతూ భారత ఎన్నికల్లో అమెరికా ప్రభుత్వం నిధులను వినియోగించిందని ఆరోపించారు. ఈ నిధుల ద్వారా కొందరు అభ్యర్థులకు మద్దతు అందించినట్లు వ్యాఖ్యానించారు. కొందరినీ గెలిపించాలని ఈ భారీ నిధులు పంపారని ఆరోపించారు. అయితే ఆయన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదు. - భారత ప్రభుత్వ వైఖరిభారత ప్రభుత్వం ఎప్పుడూ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. విదేశీ జోక్యాన్ని భారత ప్రజలు సహించరని, ఎలాంటి అవాస్తవ ఆరోపణలకూ ప్రాధాన్యత ఇవ్వబోమని స్పష్టం చేశారు. (యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ ) ద్వారా అభివృద్ధి సహాయ నిధులు అందిన మాట వాస్తవమే. అయితే వీటిని ప్రభుత్వ పరంగా అభివృద్ధి ప్రాజెక్టులకే వినియోగిం చబడ తాయని అధికార వర్గాలు వెల్లడించాయి. భారత ఎన్నికల వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. ట్రంప్ ఆరోపణలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమవుతున్నాయి. అయితే, భారత ప్రభుత్వం దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి, నిజాలను వెల్లడించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలిపింది. రాజకీయ ఆరోపణలు ఏవైనా నిజానిజాలు నిర్ధారణ తర్వాతే విశ్వసించాలనే అభిప్రాయాన్ని విదేశాంగ శాఖ వ్యక్తం చేసింది.

# మైక్రోసాఫ్ట్ పెద్ద ముందడుగు..
## శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్ ఆవిష్కరణ



క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో మైక్రోసాఫ్ట్ మరో పెద్ద ముందడుగు వేసింది. మయోరానా-1 పేరుతో ఒక విప్లవాత్మక క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్ (క్యూపీయూ)ను ఆవిష్కరి ంచింది. అరచేతిలో ఇమిడిపోయే ఈ చిన్న యూనిట్‌ను 'గాడ్ చిప్'గా పేర్కొంటున్నారు. ఈ సాధనం కంప్యూటింగ్ ప్రపం చాన్ని సమూలంగా మార్చనుందని నిపుణులు అభిప్రా యపడు తున్నారు. ఇది పదార్థ శాస్త్రం, కృత్రిమ మేధ, ఔషధ పరిశోధన వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని చెబుతున్నారు.- టోపోలాజికల్ కోర్ ఆధారంగా అభివృద్ధిఈ చిప్ టోపోలాజికల్ కోర్ ఆధారంగా రూపొందించబడిన తొలి క్వాంటమ్ ప్రాసెసింగ్ యూనిట్‌గా మైక్రోసాఫ్ట్ పేర్కొంది. ఇది పదార్థ శాస్త్రంలో ఇటీవల కనుగొన్న కొత్త దశ ఆధారంగా పనిచేస్తుంది. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల మాట్లాడుతూ "పదార్థాలు ఘన, ద్రవ, వాయు అనే మూడు దశల్లో మాత్రమే ఉంటాయని మనం చిన్నప్పుడు నేర్చుకున్నాం. కానీ నేడు ఆ భావన మారింది" అని తెలిపారు. టోపోకండక్టర్స్ అనే కొత్త రకం పదార్థం వల్ల ఈ మయోరానా-1 చిప్ అభివృద్ధి సాధ్యమై ందని వెల్లడించారు. రెండు దశాబ్దాల పరిశోధన ఫలితంగా ఈ టోపోకండక్టర్స్‌ను తయారు చేయగలిగామని తెలిపారు.- మయోరానా-1 ప్రత్యేకతలుక్వాంటమ్ కంప్యూటింగ్‌లో కీలక మైన సమస్య ఒకటి ఉంది అదే క్యూబిట్ల స్థిరత. క్వాంటమ్ కంప్యూటర్లలో క్యూబిట్లు ముఖ్యమైన బ్లాక్‌లుగా పనిచేస్తాయి. అయితే ఇవి చాలా అస్థిరంగా ఉండటంతో తక్కువ ఉష్ణోగ్రతల్లో (-270 డిగ్రీల సెల్సియస్) ఉంచాల్సిన అవసరం ఉంటుంది. అయినప్పటికీ అవి లోపాలను ఎదుర్కొంటూనే ఉంటాయి. మైక్రోసాఫ్ట్ ఈ సమస్యను టోపోకండక్టర్ల ద్వారా పరిష్కరించగలిగింది. ఈ పదార్థాలు క్యూబిట్లకు స్థిరమైన వేదికను అందిస్తాయి. దీంతో అవి మరింత కచ్చితంగా పనిచేయగలుగుతాయి. ఈ పరిజ్ఞానం ద్వారా క్వాంటమ్ కంప్యూటింగ్ కొత్త పరివర్తనాత్మక పరిష్కారాలను అందించగలదు. మయోరానా-1 ప్రత్యేకతలు..మయోరానా-1 ద్వారా అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు సాధ్యమవ ుతాయని మైక్రోసాఫ్ట్ విశ్వాసం వ్యక్తం చేసింది. ముఖ్యంగా: 1. పర్యావరణ పరిరక్షణ: మైక్రోప్లాస్టిక్స్‌ను హానిరహిత పదార్థాలుగా మార్చే పరిజ్ఞానం. 2. నిర్మాణ రంగం: స్వీయ మరమ్మతు పదార్థాల అభివృద్ధి. 3. ఆరోగ్య పరిరక్షణ: కొత్త ఔషధాల రూపకల్పనలో విప్లవాత్మక మార్పులు.- భవిష్యత్తు దిశగా..ఈ విప్లవాత్మక టెక్నాలజీ మరింత వేగవంతమైన, స్థిరమైన, చౌకైన క్వాంటమ్ కంప్యూ టర్ల అభివృద్ధికి దారి తీస్తుందని పరిశోధకులు అంచనా వేసు_న్నారు. మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చిన ఈ ముందడుగు, శాస్త్రసా ంకేతిక రంగంలో మరో మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ మరింత విస్తరించి.. అనేక పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.

# 68 కిలోల బంగారం చేసిన
## యాదగిరి గుట్ట స్వర్ణ గోపురం

**యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొత్తగా నిర్మించిన స్వర్ణ గోపురంతో మరింత దేదీప్యమానంగా వెలుగొందుతోంది. సూర్య కిరణాలు స్వర్ణ గోపురంపై పడినప్పుడు ఆ వెలుగులు కిలోమీటర్ల దూరం వరకు కనిపించి భక్తుల మనసుకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంఈ పవిత్ర బంగారు గోపుర ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 11:54 గంటలకు మూలా నక్షత్రం, వృషభ లగ్నం, పుష్కర అంశంలో లక్ష్మీనరసింహ స్వామికి స్వర్ణ విమాన గోపురాన్ని అంకితం చేశారు. పండితుల ఆధ్వర్యంలో బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ నిర్వహించారు.- భవ్యమైన స్వర్ణ విమాన గోపురంఈ స్వర్ణ విమాన గోపురం



సాధారణ గోపురంలా కాకుండా ఎంతో విశిష్టంగా నిర్మించబడింది. దీని ఎత్తు 50.5 అడుగులు కాగా, పూర్తిగా బంగారు తాపడం చేయబడింది. ఈ గోపుర నిర్మాణానికి 68 కేజీల బంగారం వినియోగించగా.. రూ. 3.90 కోట్లు ఖర్చు అయింది. అదనంగా గోల్డ్ ప్లేటింగ్ తయారీ, అమరిక కోసం మరో రూ. 8 కోట్లు వెచ్చించబడింది. చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ఈ పనులను విజయవంతంగా పూర్తి చేసింది.
-కేసీఆర్ కల.. రేవంత్ చేతుల మీదుగా సాకారంతెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ప్రభుత్వం హయాంలో స్వర్ణ గోపుర నిర్మాణం ప్రతిపాదించబడింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్ర పాలన మారడంతో ఈ ప్రారంభోత్సవం ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది. అయినప్పటికీ ఈ బంగార గోపురం సంకల్పం కేసీఆర్ కలగన్నట్లుగానే నెరవేరింది.- భక్తులకు తిరుమల వాతావరణంమార్చి 1 నుంచి యాదగిరిగుట్టలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. స్వర్ణ గోపుర ప్రారంభంతో యాదగిరిగుట్ట ప్రాశస్త్యం మరింత పెరిగింది. భక్తులకు ఇప్పుడు ఈ దేవస్థాన సందర్శన తిరుమలకు వెళ్లిన అనుభూతిని కలిగించనుంది.

# కారణం ఏదైనా.. విజయం రఘురామదే..



**ఆంధ్రప్రదేశ్ :** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని వైసీపీ నిర్ణయించడం చర్చనీయా ంశమవ ుతోంది. ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానని హెచ్చరించిన వైసీపీ అధినేత జగన్.. ఇప్పుడు మనసు మార్చుకుని సభకు రావాల నుకోవడం ఇంట్రస్టింగుగా మారింది. ప్రభుత్వం అధికారికంగా గుర్తించినా, గుర్తించక పోయినా రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ప్రతిపక్షం. కాంగ్రెస్, వామపక్షాలు వంటివి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నా, వాటి ఉనికి పరిమితం. దీంతో ప్రతిపక్ష బాధ్యత పూర్తిగా వైసీపీపైనే ఉంది. కానీ, తనకు హోదా ఇవ్వని పక్షంలో అసెంబ్లీలో అడుగు పెట్టనని జగన్ గతంలో ప్రకటించడం విమర్శలకు తావిచ్చింది. అయితే ఇప్పుడు ఏం కారణం చేతో ఆయన మనసు మార్చుకున్నారు. అసెంబ్లీకి రావాలని నిర్ణయించుకున్నారు. అయితే జగన్ అసెంబ్లీకి రావాలనే నిర్ణయం వెనుక డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు పాత్ర ఉందని అధికార కూటమి ప్రచారం చేస్తోంది. ఈ విషయంలో వైసీపీ అధినేత జగన్ పై డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు విజయం సాధించారని చెబుతోంది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోతే సభకు రానని తెగేసి చెప్పిన మాజీ ముఖ్యమంత్రి జగన్ తన నిర్ణయం మార్చుకోడానికి చాలా కారణాలు ఉన్నాయంటున్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా తాను ప్రభుత్వంపై ఎంతలా పోరాడినా ప్రజలకు సరైన విధంగా చేరడం లేదని ఆయనకు సమాచారం ఉందని అంటున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా ఎన్నికల హామీలను అమలు చేయడం లేదని వైసీపీ విమర్శిస్తోంది. దీనికి తగ్గట్టే ప్రభుత్వం వద్ద డబ్బు లేదని, డబ్బు సమకూరే వరకు సంక్షేమ పథకాలను అమలు చేయలేమని ప్రభుత్వం చెప్పుకుంటూ వస్తోంది. అయితే దీనిపై మీడియా ముఖంగానే విమర్శలు చేయడం వల్ల ఉపయోగం ఉండటం లేదని అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో ప్రతిపక్షంగా నిలదీస్తే.. అధికార పక్షం కచ్చితంగా సమాధాన చెప్పాల్సి ఉంటుందని పార్టీలో నేతలు అభిప్రాయపడినట్లు చెబుతున్నారు. సమయం ఇవ్వకపోయినా ప్రభుత్వాన్ని ఇరుకన పెట్టే ఒక్క ప్రశ్నతోనైనా తమ వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లవచ్చని వైసీపీ అభిప్రాయపడుతోంది. ఈ కారణంగానే ఎమ్మెల్యేలు అంతా సభకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే జగన్ సభకు వెళ్లాలనే నిర్ణయం వెనుక మరో బలమైన కారణం ఉందని కూటమి ప్రభుత్వం చెబు తోంది. ముఖ్యంగా డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు హెచ్చ రికలు వైసీపీ ఎమ్మెల్యేలను భయపెట్టాయని అంటున్నారు. వరుసగా 60 రోజులు శాసనసభకు గైర్హాజరైతే ఆ ఎమ్మెల్యే శాసనసభ సభ్యత్వం ఆటోమెటిక్ గా రద్దు అవుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామ గతంలో చెప్పారు. ఆయన చెప్పిన మాటలు నిజమేనంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ధ్రువీకరించారు. ఇక వైసీపీ అధినేత జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులతోపాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న మొత్తం 11 చోట్ల ఉప ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితులు ఉన్నాయంటూ టీడీపీ ప్రచారం చేస్తోంది. దీంతో డిప్యూటీ స్పీకర్ అన్నంత పనీ చేస్తే.. అనివార్యంగా వచ్చే ఉప ఎన్నికలలో ప్రజలకు ఏమని సమాధానం చెబుతామని వైసీపీ ఎమ్మెల్యేలు డైలమాలో పడిపో యారని టీడీపీ ఆరోపిస్తోంది. సభకు రాకుండా అనర్హత వేటు వేయించుకుని, మళ్లీ ఎన్నికలు ఎదుర్కోవడం అంటే అంత చిన్నవిషయం కాదని, అందుకే వైసీపీ తన వైఖరి మార్చు కుం దని టీడీపీ విశ్లేషిస్తోంది. ఇలా రెండు పార్టీలు వేటికి అవి తమ వాదన వినిపిస్తున్నా.. ఈ విషయంలో డిప్యూటీ స్పీకర్ రఘు రామరాజుదే పైచేయిగా కనిపిస్తోందని పరిశీలకులు చెబు తున్నారు. శాసనసభ నిబంధనలు ఉన్నాయో లేవో కానీ, ఆయన హెచ్చరికల తర్వాత వైసీపీ వైఖరిలో మార్పు రావడం రఘురామ విజయంగానే చూడాలని అంటున్నారు. అయితే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని నిర్ణయించుకున్న వైసీ పీ.. కేవలం గవర్నర్ ప్రసంగానికి మాత్రమే వస్తుందా? లేక స భ జరిగిన అన్ని రోజులూ హాజరవుతుందా? అన్నది క్లారిటీ లేదు.

# మీ దుంపలు తెగ..చివరకు పెళ్లిళ్లను వదల్లేదు కదరా



**గుజరాత్ :** "పెళ్లంటే నూరేళ్ల పంట..పెళ్లిచేయాలంటే పదాలి నానా తంటా.." అందుకే కాబోలు ఇల్లు కట్టి చూడు..పెళ్లి చేసి చూడు అని మన పెద్దలు ఎప్పుడో సెలవిచ్చారు. అప్పట్లో పెళ్లి పదహారు రోజులు ఉండేదట. ఆ పదహారు రోజులు బంధువులు, స్నేహితులు అందరూ పెళ్లింట్లోనే ఉండేవారు. అప్పట్లో జనాలకు అంత తీరిక దొరికింది మరి. ఆ తర్వాత తర్వాత ట్రెండ్ మారుకుంటూ వచ్చింది. 16 రోజుల పెళ్లి రెండు రోజులకు వచ్చింది.. ఇప్పుడు కొందరైతే ఒకే రోజు పెళ్లి, రిసెప్షన్ కూడా పెట్టేసుకుంటున్నారు. ఈ కాలంలో పెళ్లి చేసుకోవాలంటే లక్షల రూపాయలు చదివించుకోవాల్సిందే. ధనవంతులైతే కోట్లలోనే ఉంటుంది ఖర్చు..ఖర్చు సంగతి అటుంచితే పెళ్లి పనులు చేసేందుకు కూడా జనాల దగ్గర టైం ఉండటం లేదు. పెళ్లి సంబంధాలు చూసుకునే తీరిక లేదు. పెళ్లి సంబంధాల కోసం మ్యారేజ్ బ్యూరోలపై ఆధారపడటం.. ఎంగేజ్ మెంట్ నుంచి రిసెప్షన్ అయిపోయే దాక అన్ని పనులు చేసేందుకు ఈవెంట్ ఆర్గనైజేషన్స్ కు అప్పజెప్పుతున్నారు. ఇప్పుడు ఒకటి, రెండు రోజుల పెళ్లి అయిన కూడా ఎలా జరుగుతుందో ఏమో అనే భయమైతే అందరిలోనూ ఉంటోంది. పెళ్లి పాట్లు తాము పడలేం బాబోయ్..అనే వారికి సామూహిక వివాహాలు చేసే సంస్థలు పుట్టుకొచ్చాయి. కొంత మందికి ఒకే చోట పెళ్లి చేసి..తిండి, తిఖానా అంతా అక్కడే పెట్టి ఖర్చును తగ్గిస్తారన్న మాట. తక్కువ ఖర్చుతో పెళ్లి అయిపోతుంది కదా అని నమ్మితే ఇలాంటి సంస్థ ఒకటి డబ్బులు వసూలు చేసి ఉడాయించిందిన సంఘటన గుజరాత్ లోని రాజ్ కోట్ లో జరిగింది. సామూహిక వివాహాలు చేస్తామని ఒక్కొక్కరి నుంచి రూ. 15 వేల చొప్పున వసూలు చేసిన ఓ సంస్థ తీరా ముహూర్త సమయానికి పత్తా లేకుండా పోయింది. ఎన్నో ఆశలతో కల్యాణ వేదిక వద్దకు వచ్చిన కొత్త జంటలు షాక్ అయ్యాయి. నిర్వాహకులకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన జంటలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. మోసగాళ్ల మాటలకు 28 జంటలు బోల్తాప డ్డాయి. పెళ్లి చేసుకుందామని ఎంతో సంబరంగా వస్తే ఇలా కావడంపై వారంతా నిరాశ పడ్డారు. ఇది గ్రహించిన పోలీ సులు దగ్గరుండి అదే వేదికపై పెళ్లిళ్లు జరిపించడం విశేషం. కొత్త జంటలను మోసగించిన పోలీసులు.

# చికెన్, కోడి గుడ్లు కోసం ఎగబడ్డ జనం..
## ఎందుకో తెలుసా..?



**ఆంధ్రప్రదేశ్ :** ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో కోళ్లు చనిపోతున్నాయి. దీనికి కారణం బర్డ్ ఫ్లూ వైరస్. ఈ వైరస్ పక్షుల నుండి మనుషులకు సోకే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా ఉండడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పక్షులకు దూరంగా ఉండాలి. చనిపోయిన పక్షులను తాకకూడదు. పౌల్ట్రీ ఉత్పత్తులను బాగా ఉడికించి తినాలి. బర్డ్ ఫ్లూ సోకిన వారిలో జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. తెలంగాణలో బర్డ్ ఫ్లూ భయం మొదలైంది. బ్లడ్ ఫ్లూ నేపథ్యం చికెన్ , కోడి గుడ్లు అంటేనే భయపడిపోతున్న పరిస్థితి. బ్లడ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో, మటన్, చేపల రేట్లు అమాంతం పెరిగిపోయాయి. వీటికి ఫుల్ డిమాండ్ ఏర్పడింది. బర్డ్ ఫ్లూ గురించి ప్రభుత్వాలు ఇంత ప్రభుత్వాలు ఇంత ప్రచారం చేస్తోన్న చికెన్, కోడి గుడ్లు ఉచితం అనగానే ప్రజలు ఎగబడి తీసుకున్నారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో చోటు చేసుకుంది. వెంకబ్ సంస్థ ఉచిత చికెన్ మేళా నిర్వహించగా ప్రజలు పెద్ద ఎత్తున చికెన్, ఎగ్స్ తినడానికి ఇష్టపడ్డారు. చికెన్ మేళాలో 200 కిలోల చికెన్, 2వేల ఎగ్స్‌ను వెంకబ్ సంస్థ వారు ప్రజలకు ఉచితంగా అందించారు. ఉచిత మేళా మొదలుపెట్టిన కొద్ది నిమిషాల్లోనే చికెన్ ,
కోడి గుడ్లు ఖాళీ అయ్యాయి. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున చికెన్, ఎగ్స్ తినడానికి ఇష్టపడ్డారు. ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా హాయిగా చికెన్ తిన్నారు. చికెన్, కోడి గుడ్ల తినేందుకు జనాలు ఆసక్తిగా వచ్చి ఎగబడ్డారు. వెంకబ్ సంస్థ వారు ప్రజల్లో ఉన్న అపోహాలు అనుమానాలను పటాపంచలు చేసేందుకు ఈ ఉచిత చికెన్ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. కొండెక్కిన
## మటన్‌చేపల ధరలు.. ఫుల్ డిమాండ్!

**ఆంధ్రప్రదేశ్ :** తెలుగు రాష్ట్రాలలో బర్డ్ ఫ్లూ భయం బాగా పెరిగిపోయింది మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవుతున్నాయి అని ఆందోళన చెందితే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్లు మృత్యువాత పడటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. దీంతో చికెన్ తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఇక ఆదివారం వస్తే కోడిని కొక్కరకో అనిపించే జనాలు చికెన్ షాపుల వైపే చూడడం మానేశారు. చికెన్ ను పక్కకు నెట్టి మటన్, ఫిష్ పై పడ్డ జనాలుచికెన్ ధర తగ్గించి అమ్ముతున్నప్పటికీ కొనేవాళ్ళు లేక చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. ఒకప్పుడు ఆదివారం



వస్తే చాలు చికెన్ షాపుల వద్ద జనాలు కిటకిటలాడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక ఇదే సమయంలో మటన్, ఫిష్ వంటి వాటికి భారీగా డిమాండ్ పెరుగు తుంది. దీంతో మటన్, ఫిష్ ధరలు కొండెక్కి కూర్చున్నాయి. చికెన్ తినక 40 శాతం పడిపోయిన హోటల్స్ బిజినెస్
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో మటన్ ధరలు వెయ్యి రూపాయల మార్క్ దాటింది. ఇక ఫిష్ ధరలు కూడా 200 రూపాయలకు పైనే పలుకుతుంది. బర్డ్ ఫ్లూ భయాల నేపథ్యంలో మటన్ ,చేపల మార్కెట్ల వద్ద రద్దీ నెలకొంది. జనాలు ఇళ్లల్లో వండుకోవడానికి మాత్రమే కాదు బిర్యాని పాయింట్లలోనూ , హోటళ్లలోనూ చికెన్ అంటే తినే నాధుడే లేకుండా పోయాడు. దీంతో హోటల్స్ బిజినెస్ 40 శాతం పడిపోయింది. కొండెక్కిన మటన్, చేపల ధరలుఫుడ్ వ్యాపారులు కూడా చికెన్ వంటకాలను తగ్గించారు. గత వారం రోజులు వరకు 100 రూపాయలు కిలో ధర పలికిన చేపలు ప్రస్తుతం రెండు వందల నుంచి 350 రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. ఇక 700 నుంచి 800 వరకు ధర ఉండే మటన్ వెయ్యి రూపాయలు వరకు అమ్ముడు అవుతుంది. బర్డ్ ఫ్లూ భయం బాయిలర్ కోళ్లకే నని జనం భావిస్తున్న క్రమంలో కొందరు నాటు కోళ్లను తినటానికి ఇష్టపడుతున్నారు. నాటు కోళ్ళకు భలే గిరాకీనాటు కోళ్ళను తెచ్చి అధిక ధరలకు అమ్ముతున్నారు. గతవారం కిలో నాటుకోడి ధర 500 రూపాయలు పలికితే ప్రస్తుతం 750 రూపాయలు పలుకుతోంది. ఇక ఇది మాత్రమే కాకుండా రొయ్యలు, పీతలు వంటి వాటిని కూడా ప్రజలు కొనుగోలు చేసి తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

# శివరాత్రికి 3వేల ప్రత్యేక బస్సులు...
## కానీ భక్తులకు షాక్!

**హైదరాబాద్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని టి జి ఎస్ ఆర్ టి సి అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రముఖ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. మొత్తం రాష్ట్రంలోని 43 శైవ క్షేత్రాలకు 3000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు శుభవార్త చెప్పింది. మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు.. కానీ షాకింగ్ ట్విస్ట్ ఇచ్చిన టీజీఎస్ ఆర్టీసీఈనెల 26వ తేదీ మహాశివరాత్రి కాగా 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడపనున్నట్లు వెల్లడించింది. మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు శైవ క్షేత్రాలకు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే సమయంలో టిజిఎస్ ఆర్టీసీ షాకింగ్ ట్విస్ట్ కూడా ఇచ్చింది. అదనపు



చార్జీలు.. ప్రత్యేక బస్సుల ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులురెగ్యులర్ సర్వీసుల చార్జీలలో ఎటువంటి మార్పు ఉండదని ప్రకటించిన టిజిఎస్ ఆర్టిసి ప్రత్యేక బస్సుల్లో మాత్రం 50% వరకు అదనపు చార్జీలను వసూలు చేస్తామని ప్రకటించింది. ఇక ప్రయాణి కులకు ఈ విషయం తెలియజేయడం కోసం ప్రత్యేక బస్సుల ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను కూడా ఏర్పాటు చేసింది. దీంతో ప్రయాణికులకు బస్సు ఎక్కేముంది చార్జీల విష యం అవగతం అవుతుంది. అటువంటి సమయాల్లో వారికి ఇష్టమైతేనే బస్సు ఎక్కవచ్చు. ఈసారి 809 బస్సులను అదనంగా నడపనున్న టీజీఎస్ ఆర్టీసీగత శివరాత్రి తో పోలిస్తే ఈసారి 809 బస్సులను అదనంగా నడపనున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ఎండి బీసీ సజ్జనార్ తెలిపారు ఇక ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు కొనసాగుతున్న ఉచిత బస్సు ప్రయాణం యధావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు హైదరాబాద్ నుంచి శ్రీశైలం వేములవాడ వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్స్ సౌకర్యాన్ని కూడా కల్పించినట్టు తెలిపారు. ఏ శైవ క్షేత్రాలకు ఎన్ని బస్సుల ంటేశ్రీశైలానికి 800 బస్సులు, వేములవాడకు 714 బస్సులు, ఏడుపాయలకు 44 బస్సులు, కీసర గుట్టకు 270, వేలకు 171, కొమురవెల్లికి 51 బస్సులతో పాటు, అలంపూర్, ఉమామ హేశ్వరం, పాలక్ తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఇక ప్రత్యేక బస్సులు ఏర్పాటు మాత్రమే కాదు ప్రయాణాలు చేసే భక్తుల కోసం దృష్టి పెట్టింది.

# రంగంలోకి ఇండియన్ ఆర్మీబీ తాజా పరిస్థితి ఇదే!

**శ్రీశైలం :**తెలంగాణలో, నాగర్ కర్నూల్ లోని దోమలపెంట వద్ద ఉన్న శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో ఒక్కసారిగా పై కప్పు కుప్పకూలటంతో ఘోర ప్రమాదం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి జరుగుతున్న సహాయక చర్యలలో భారత సైన్యం చేరింది.కూలిన 10 బ్లాకులు 100 మీటర్ల మేర నీరు, మట్టినిన్న శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పైకప్పు కూలిపోయి టన్నెల్ లోపల భారీగా నీరు చేరింది. పని ప్రదేశం నుండి వెనక్కు దాదాపు 10 బ్లాకులు కూలిపోగా 100 మీటర్ల మేర నీరు, మట్టి కూరుకుపోయింది . అలాగే మట్టి పూడుకుపోవటంతో సహాయక చర్యలు అనేక ఇబ్బందుల మధ్య కొనసాగుతున్నాయి. ఈ దుర్ఘటనలో ప్రాజెక్ట్ మరియు సైట్ ఇంజనీర్లతో సహా 12 మందికి పైగా గాయపడ్డారు. ఎనిమిది మంది సొరంగం లోపలే చిక్కుకుపోయారు.పనులు ప్రారంభమైన నాలుగో రోజున ఈ దుర్ఘటనటిబిఎం కు సమీపంలో పనులు చేస్తున్న జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్, రాబిన్సన్



కంపెనీకి చెందిన ఇద్దరు ఇంజనీర్లు ఇద్దరు ఆపరేటర్లు నలుగురు కార్మికులు అందులో చిక్కుకుపోయారని ఇంజనీరింగ్ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరమణ తర్వాత ఈనెల 18వ తేదీన తిరిగి పనులు ప్రారంభం కాగా పనులు ప్రారంభమైన నాలుగో రోజున ఈ దుర్ఘటన జరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో భారత సైన్యం కూడా రంగంలోకిప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇక సొరంగం వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు రాష్ట్ర మంత్రులు పర్యవేక్షిస్తున్నారు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో భారత సైన్యం కూడా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది.సికింద్రాబాద్ నుండి ఆర్మీకి చెందిన బైసన్ డివిజన్ ఇంజనీర్ టాస్క్ ఫోర్స్ సహాయక చర్యల్లో పాల్గొంటుంది. సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించటం కోసం బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.సొరంగంలో చిక్కుకున్న వారికి కాపాడే యత్నంలోఅధిక సామర్థ్యం గల పంపింగ్ సెట్లు, సాయుధ గొట్టాలు, ఎక్స్కవేటర్లు, మరియు బుల్డోజర్లతో కూడిన ఆర్మీ వైద్య బృందాలు మరియు ఇంజనీర్లు శిథిలాలను తొలగించడానికి, సురక్షితంగా వారిని బయటకు తీసుకురావటానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయడానికి భారత సైన్యం రాష్ట్ర అధికారులతో సన్నిహితంగా సమన్వయం చేసుకుంటున్నామని రాష్ట్ర అధికారుల బృందం చెప్తుంది.సొరంగంలో చిక్కుకున్న వారు వీరేఎస్ ఎల్ బి సి సురంగంలో చిక్కుకున్న 8మంది కార్మికుల పేర్లను ఇప్పటికే అధికారులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన మనోజ్ కుమార్, శ్రీనివాస్, జార?ండ్ కు చెందిన సంతోష్ సాహు, అనూజ్ సాహు, సందీప్ సాహూ, జక్తా ఎక్సెస్, జమ్మూకాశ్మీర్ కు చెందిన సన్నీసింగ్, పంజాబ్ కు చెందిన సన్నీసింగ్ ఉన్నట్లుగా తెలిపారు.

# అమరావతి నిర్మాణంలో కీలక పరిణామం



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు రుణం మంజూరు చేసింది. ఇటు టెండర్ల ప్రక్రియ తుది దశలో ఉంది. మార్చి 15 నుంచి పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇదే సమయంలో గతంలో స్థలాలు కేటాయించిన కేంద్ర సంస్థలకు వాటిని రెన్యువల్ చేస్తున్నారు. ఇక.. రాజధానికి కీలకంగా భావిస్తున్న ఓఆర్ఆర్ నిర్మాణం లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ నిర్ణయంఅమరావతి ఓఆర్ఆర్ నిర్మాణంలో ప్రభుత్వం భూ సేకరణకు సిద్ధమైంది. ఇందు కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించింది. అమరావతి నుంచి ఓఆర్ఆర్ వెళ్లే అయిదు జిల్లాల్లో భూసేకరణ కు సంబంధించి ప్రభుత్వం వీరికి బాధ్యతలు అప్పగించింది. 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా 189.9 కిలోమీటర్ల మేర ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం కానుంది.ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా అమరావతి ఓఆర్ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లుగా అధికారులు ఖరారు చేసారు.మూడు ఎలైన్ మెంట్లుఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఇటీవల 189.9 కిలోమీటర్ల ఓఆర్ఆర్‌కు ఆమోదం తెలిపింది. కాగా, విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్లను నిర్మించేందుకు అవకాశం కల్పించింది. చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కిలోమీట ర్ల మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించేందుకు ఆమోదం లభించింది. ఇప్పటికే ఎన్హెచ్ఏఐ ఈ ప్రతిపాదనలో భాగంగా మూడుఎలైన్‌మెంట్లను ప్రభుత్వానికి సమర్పించింది.ప్రత్యేక అధికారులుఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపాక, వాటిని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం ప్రతిపాదించనున్నారు. అక్కడ ఆమోదం రాగానే ఓఆర్ఆర్ భూసేకరణకు సర్వే నంబర్ల వారీగా నోటిఫికేషన్ జారీచేస్తారు. అభ్యంతరాలన్నీ పరిష్కా రమయ్యాక 3డీ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అంటే ఆయా సర్వే నంబర్లలో భూములు కేంద్రం అధీనంలోకి వెళ్లినట్లు గుర్తిస్తారు. పరిహారం చెల్లింపు..భూముల బదలాయింపు తరువాత పూర్తి స్థాయిలో ఈ భూములు ఓఆర్ఆర్ నిర్మాణం కోసి వినియోగించనున్నారు.


# టెస్లా కోసం ఏపీ బిగ్ ఆఫర్, ఆ జిల్లాకే ఛాన్స్

**అమెరికా :**ప్రపంచ దిగ్గజ సంస్థ టెస్లా కి వస్తుందా. ఎంత మేర అవకాశం ఉంది. ఇప్పుడు టెస్లా తమ కార్ల తయారీ యూనిట్ దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొప్పేందుకు ఆలోచన చేస్తోందని సమాచారం. దీంతో, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందు కోసం టెస్లా కు ఏపీ ప్రభుత్వం భారీ ఆఫర్లు ఇస్తోంది. రాయితీలతో సహా భూముల లభ్యత గురించి టెస్లా తో ఏపీ ముఖ్యులు సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. టెస్లా ఏర్పాటు కోసం కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తోంది. టెస్లా ఏపీకి వస్తే రాష్ట్ర భవిష్యత్ కు గేమ్ ఛేంజర్ గా మారనుంది.ఏపీ ప్రభుత్వం ఆఫర్ఏపీకి టెస్లా రప్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ప్రపంచ దిగ్గజ సంస్థగా ఉన్న టెస్లా తక్కువ ధరకు ఎలక్ట్రిక్




వాహనాలను భారతీయ మార్కెట్ లో అందుబాటులోకి తెచ్చేందుకు కొత్త ప్రణాళికలతో ముందుకు వస్తోంది. కార్ల తయారీ ప్లాంట్ ను దక్షిణాది రాష్ట్రాల్లో ప్రారంభించాలని భావిస్తోంది. ఈ సమ యంలో ఏపీ ప్రభుత్వం అలర్ట్ అయింది. ప్రాధమికంగా టెస్లా తమ యూనిట్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే తమ నుంచి అందించే రాయితీలతో పాటుగా భూముల లభ్యత గురించి వివరించారు. దీంతో.. తాజాగా టెస్లా బృందం ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలోని భూములను పరిశీలించినట్లు సమాచారం.గేమ్ ఛేంజర్టెస్లా ఈవీ కార్ల తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పేందుకు 2017లోనే ఆ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. రాయలసీమలో 4 మెగావాట్ల సామర్థ్యంతో రెండు సౌరశక్తి నిల్వ యూనిట్ల స్థాపనకు సాంకేతిక నైపుణ్యాన్ని విస్తరిస్తామని టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్క్‌కు హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఇటీవల తన అమెరికా పర్యటనలో భాగంగా టెస్లా కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాను కలిసి ఏపీలో టెస్లా ఈవీ కార్ల తయారీ యూనిట్ నెలకొల్పే జరిపారు.

# తప్పులు వాళ్లవి..శిక్ష నిరుద్యోగులకా?



**ఆంధ్రప్రదేశ్:**నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో ఏండ్ల తరబడి రాత్రనక, పగలనక చదువుతుంటారు. ఉద్యోగం వస్తే తమ రాత మారిపోతుందని, తమ బతుకు బాగుంటుందని ఆశ పడుతుంటారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఎక్కువగా పేద, మధ్య తరగతి వారే ప్రిపేర్ అవుతుంటారు. ఆర్థికంగా లేకున్నా అర్ధాకలితో అప్పులు చేసి మరీ లైబ్రరీలు, యూనివర్సిటీల్లో చదువుతుంటారు. వచ్చే ఏడాది నోటిఫికేషన్ వస్తుందని ప్రభుత్వాలు లీక్ లు ఇస్తే ఇప్పటి నుంచే చదువుతుంటారు. తీరా ఆ నోటిఫికేషన్లు లేటు అవుతుంటాయి. యేడాదికో, రెండేండ్లకో నోటిఫికేషన్ వచ్చినా..అందులో ఏదో తిరకాసు..నోటిఫికేషన్ లో ఏదో లోపం ఉంటుంది. దాంతో నిరుద్యోగులకు నష్టం జరుగుతుంది కనుక..మళ్లీ వారు కోర్టుకు ఎక్కుతారు. పరీక్షను వాయిదా వేయమని కోరుతారు. చదువు చట్టబండలు అవుతుంది. ప్రిపరేషన్ సరిగ్గా సాగదు. ఉద్యోగం రాదు.రెండు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నడుస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ లో గ్రూప్-2 రోస్టర్ పాయింట్ల వివాదంతో నిరుద్యోగులు కోర్టుకు ఎక్కారు. ఇవ్వాళ(ఫిబ్రవరి 23)న మెయిన్స్ పరీక్ష ఉంది. రోస్టర్ ను సరిచేశాకే పరీక్షలు పెట్టాలని రాష్ట్రమంతా నిరుద్యోగులు రోడ్డుకెక్కారు. వారి ఆవేదనను ప్రభుత్వం, ఏపీపీఎస్సీ అర్థం చేసుకోలేదు. దీంతో పరీక్ష యథావిధిగా నడుస్తోంది. గతంలో తెలంగాణలోనూ గ్రూప్-1లో జీవో 29 రద్దు చేయాలని నిరుద్యోగులు నెలల తరబడి ప్రిపరేషన్ ఆపి మరి కోర్టులకు వెళ్లారు. అశోక్ నగర్ లో రోజూ భారీ ఎత్తున ఆందోళనలు చేశారు. అయినా ప్రభుత్వం వినలేదు. కోర్టులు కూడా ఈ సమ యంలో పరీక్షలను ఆపలేమని చేతులెత్తేశాయి. దీంతో ప్రిపరేషన్ లేకుండానే నిరుద్యోగులు పరీక్షలు రాశారు.నోటిఫికేషన్లలో తప్పులు చేసేవి ప్రభుత్వాలు లేదా బోర్డులు. ఇందులో నిరుద్యో గులు తప్పేం లేదు. వారి పని చదవడం మాత్రమే. ప్రభుత్వాల ఐదేండ్ల కాలంలో ఒకటో, రెండో నోటిఫికేషన్లు ఇవ్వడం..అందులో ఇష్టారీతిన ఏదో తిరకాసు పెట్టడం అనేది ప్రభుత్వాల తప్పే. ఏ నిరుద్యోగి కూడా తాము బాగా చదివితే ఉద్యోగం వస్తుందని..దీనికి ఏ ఆటంకం ఉండొద్దనే కోరుకు ంటాడు. జీవో -29 కానీ, రోస్టర్ పాయింట్ల వివాదం కానీ బోర్డుల తప్పే..అయినా బలి అయ్యింది మాత్రం నిరు ద్యోగే.ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యేదే పేదలు, మధ్య తర గతి విద్యార్థులు. కాయకష్టం చేసుకునే తల్లిదండ్రులు తమ పిల్ల లకు మంచి భవిష్యత్ ఉండాలని నానా కష్టాలు పడి, అప్పులు చేసి చదివిస్తుంటారు. నిరుద్యోగులు ప్రిపరేషన్ చేయడానికి ఏండ్ల తరబడి కేటాయిస్తుంటారు. ఈ ఏడాదైన జాబ్ కొట్టాలని భావిస్తూ ఏండ్లకు ఏండ్లు దాని మీదే ఉంటారు.చివరకు 30 ఏండ్లు దాటిన ఉద్యోగం సాధించలేక, పెళ్లి చేసుకోలేక..ప్రతిభ ఉ న్నా ఫెయిల్యూర్ పర్సన్ గా మిగిలిపోతాడు. ఏ సాఫ్ట్ వేర్ జాబో చూసుకున్న ఫ్రెండ్ వేలల్లో సంపాదిస్తుంటాడు. నిరుద్యోగి మాత్రం ఊరికి వెళ్లలేక, సిటీలో ఉండలేక సతమతమై పోతుం టాడు.నోటిఫికేషన్లలో తప్పులు ఉన్నాయి. సరిచేసిన తర్వాతే పరీక్ష పెట్టండని నిరుద్యోగులు ఆందోళనలు చేస్తుంటారు. దీనికి ప్రభుత్వాలు స్పందించవు. అలా చేస్తే ప్రతిభావంతులకు అన్యా యం జరుగుతుంది..పరీక్ష పెట్టేస్తాం అంటారు. వీటిపై ఫైట్ చేసేది పేద, మధ్యతరగతి నిరుద్యోగులే. ఎందుకంటే తప్పి దాలతో తమకు ఉద్యోగం రాకుంటే తమ జీవితం నాశన మైపోతుందని ధర్నాలు, ఆందోళనలు చేస్తుంటారు. వీటికి పరీక్ష లకు ప్రిపేర్ అయ్యే ధనవంతుల పిల్లలెవరూ రారు. వారు ఈ ఆందోళనలతో సంబంధం లేకుండా మంచిగా చదువుకుంటారు. వాయిదా పడుతుందనే ఉద్దేశంతో పేద నిరుద్యోగులు చదువును పక్కనపెట్టి మరీ ఆందోనలు చేస్తారు. బోర్డులేమో పరీక్ష పెట్టేస్తాయి. ఇందులో ధనవంతుల పిల్లలు ఎగ్జామ్ చక్కగా రాస్తారు. పేద నిరుద్యోగులు మాత్రం ప్రిపరేషన్ సరిగ్గాలేక పరీక్ష రాయలేరు. దీంతో ఉద్యోగాలు ధనవంతుల పిల్లలకు.. బాధలు పేద నిరు ద్యోగులకు..రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికైనా ప్రభుత్వాలు నిరుద్యోగుల పక్షాన ఆలోచించాల్సిన అవసరం ఉంది. జాబ్ క్యాలెండర్ అమలు చేయడం, నోటిఫికేషన్లలో తప్పిదాలు లేకుండా, పరీక్షలను సక్రమంగా నిర్వహించి, వేగంగా ఫలితాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. లేకుంటే పేద నిరుద్యోగులు ఇటు ప్రభుత్వ ఉద్యోగం సాధించకుండా..అటు ప్రైవేటు కొలువులు చేసే నైపుణ్యాలు లేక..

# రెండో పెళ్లి చేసుకోలేదని కేసు పెట్టే హక్కు లేదు.. తేల్చిన హైకోర్టు

**మధ్యప్రదేశ్ :**ఆసక్తికర తీర్పు వెలువరించింది మధ్యప్రదేశ్ హైకోర్టు. తనను రెండో పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడంటూ వివాహిత ఒకరు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. అలా కేసు పెట్టే హక్కు వివాహితకు ఉండదని స్పష్టం చేస్తూ తీర్పును ఇచ్చింది. ఇది తప్పుడు వాగ్దానం కింద రాదని తేల్చిచెప్పింది. అసలేం జరిగిందంటే.. మధ్యప్రదేశ్ కు చెందిన వివాహిత ఒకరికి ఇద్దరు పిల్లలుఅత ఉన్నారు. ఆమె భర్త డ్రైవర్ గా పని చేస్తుంటారు.అయితే.. ఆమె మరో పెళ్లైన వ్యక్తితో ఆమె సంబంధం పెట్టుకున్నారు. ఆమెను పెళ్లి చేసుకుంటానని చెప్పటంతో అతనితో శారీరక సంబంధం పెట్టుకున్న ఆమెకు.. తర్వాతి కాలంలో ఆమెను తాను పెళ్లాడలేనంటూ తేల్చి చెప్పారు. తన భార్యకు విడాకులు ఇవ్వనని స్పష్టం చేశాడు. దీంతో.. అతను తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేసినట్లుగా పేర్కొంటూ కోర్టును ఆశ్రయించింది.దీనిపై విచారణ జరిపిన కోర్టు.. వివాహితలు ఇలాంటి ఫిర్యాదులు చేయలేరంటూ



తీర్పునిచ్చింది.మరో ఉదంతంలో ఒక మైనర్ పై అత్యాచారాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న 24 ఏళ్ల వ్యక్తికి బాంబే హైకోర్టు బెయిల్ ఇచ్చిన వైనం ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే.. దీనికి కారణాల్ని వివరించిన హైకోర్టు.. విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. మైనర్లపై అత్యాచారాల్ని నిరోధించేందుకు పోక్సో చట్టాన్ని తెచ్చిన విషయాన్ని గుర్తు చేసింది. బాధితురాలు మైనర్ బాలికే అయినప్పటికి పరస్పరం స్వచ్ఛందంగా సదరు వ్యక్తితో గడిపిన నేపథ్యంలో అతనికి బెయిల్ మంజూరు చేయొచ్చని స్పష్టం చేసింది.పోక్సో చట్టం కింద 2019 లో యువకుడిపై కేసు నమోదైంది. అప్పటికి నిందితుడి వయసు 19 ఏళ్లు కాగా.. బాలిక వయసు 14 ఏళ్లు మాత్రమే. ఇద్దరి మధ్య ప్రేమ చిగురించి స్వచ్ఛందంగా అతడితో మూడు రాత్రిళ్లు.. పగళ్లు గడిపింది. ఈ ఉదంతంలో సదరు వ్యక్తి ఐదేళ్లుగా జైల్లో ఉన్నాడు. తాజాగా వీరిద్దరి మధ్య జరిగిన అంశాల్ని పరిగణలోకి తీసుకున్న కోర్టు.. బాలిక మైనరే అయిన ప్పటికి స్వచ్ఛందంగా అతడితో గడపటం.. అలా గడపటం ద్వారా అందుకు జరిగే పర్యవసానాలు తెలిసే చేయటం.. ఆ విషయాన్ని సదరు బాలిక ఒప్పుకోవటంతో నిందితుడికి బెయిల్ ఇచ్చింది. ఈ ఉదంతంలో బాలిక తండ్రికి కూడా వీరి విషయం తెలుసన్న అంశాన్ని కోర్టు ప్రస్తావించింది.

# పీటీఈ కొట్టాడు.. పిల్లాడు సూసైడ్.. హైదరాబాద్ లో విషాదం



**హైదరాబాద్ :**కాలం మారుతోంది. తరం మారుతోంది. ఈ జనరేషన్ పిల్లల్ని ఎలా డీల్ చేయాలన్నది లక్షలాది మంది తల్లిదండ్రుల్ని వేధిస్తున్న ప్రశ్న. గతంలో మాదిరి అదిలించి.. బెదిరించి.. భయపెట్టి.. కాదంటే కొట్టి మరీ పిల్లల్ని దారికి తీసుకొచ్చే రోజులు పోయాయి. ఇప్పటి తరానికి తగ్గట్లుగా వారిని డీల్ చేయాల్సిన పరిస్థితి. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే తీవ్ర విషాదానికి కారణమయ్యే ప్రమాదం ఉంది. అలాంటి పరిణామమే తాజాగా హైదరాబాద్ లోని బోడుప్పల్ లో చోటు చేసుకుంది.తాను ఏదో తప్పు చేశానంటూ క్లాస్ రూంలో అందరి ముందు తనను పీఈటీ సార్ కొట్టటాన్ని అవమానంగా భావించిన ఎనిమిదో తరగతి పిల్లాడు సూసైడ్ చేసుకున్న వైనం షాకింగ్ గా మారింది. ఇంత చిన్న విషయానికి ఎనిమిదో క్లాస్ పిల్లాడు ఆత్మహత్య చేసుకోవటమా? అంటూ అవాక్కు అవుతున్నారు. తల్లికి రాసిన సూసైడ్ నోట్ లో 'సారీ మదర్.. ఐ విల్ డై టుడే' అంటూ నోట్ బుక్ లో రాసుకున్నాడు.బోడుప్పల్ కు చెందిన ధర్మారెడ్డి.. సంగీత దంపతులకు రెండో కుమారుడు 13 ఏళ్ల సంగారెడ్డి. ఉప్పల్ న్యూభరత్ నగర్ లోని ఒక స్కూల్లో చదువుతున్నాడు. శనివారం స్కూల్ పీఈటీ ఆంజనేయులు ఎనిమిదో క్లాస్ కు వచ్చాడు. శుక్రవారం క్లాస్ రూంలో సీసీ కెమెరా డైరెక్షన్ మార్చిన ఉదంతంలో సంగారెడ్డిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అందరి ముందు బాలుడ్ని కొట్టాడు. ఇలాంటి పనులు మరోసారి చేస్తే.. టీసీ ఇస్తాంటూ వార్నింగ్ ఇచ్చారు. దీంతో.. సంగారెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.కాసేపు క్లాస్ రూంలోనే ఏడ్చిన ఈ విద్యార్థి.. వాష్ రూంకు వెళతానని క్లాస్ టీచరుకు చెప్పి బయటకు వెళ్లాడు. సంగారెడ్డి పక్కనే కూర్చున్న మరో విద్యార్థి.. అతగాడు రాసిన నోట్స్ లో ఉన్న సూసైడ్ నోట్ ను గుర్తించి.. క్లాస్ టీచర్ కు చూపించాడు. వెంటనే.. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కు సమాచారం ఇచ్చేలోపే.. సంగారెడ్డి స్కూల్ భవనం నాలుగో అంతస్తు నుంచి దూకేసి.. ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్ద శబ్దం రావటంతో పరుగులు తీసిన పాఠశాల సిబ్బంది జరి గిన తిన్నారు.

# ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీకి 40 నిమిషాల్లోనే!

**హైదరాబాద్ :**హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణకు సంబంధించి కీలక విషయాలను వెల్లడించారు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి. ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్‌కి సంబంధించిన సర్వే పనులను ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని.. ఈ మార్గంలో మెట్రో రైలు వెళితే కేవలం 40 నిమిషాల్లోనే గమ్యాన్ని చేరుకోవచ్చని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల తర్వాత నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత గ్రీన్ సిటీగా



ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీ ఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని ఆయన వివరించారు.దాదాపు 15 వేల ఎకరాల్లో విస్తరించనున్న ఫ్యూచర్ సిటీని కాలుష్య రహిత నగరంగా రూపొందించడంతోపాటు అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ కీలక పాత్ర పోషిస్తుందని హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



**:-పాలకుర్తి** :పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామం గుండా వెళ్లే 4 కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక ఎండి పోతుందని అటువైపు వెళుతున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లా డుతూ.పాలకుర్తి నియోజకవర్గం ఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఇ కెనాల్ ధ్వారా దాదాపు పాలకుర్తి నియోజకవర్గం లో సు మారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు.

## జ్యోతిష్యం పేరుతో చోరీ



**:-పెద్దవంగర** :మహబూబాబాద్ జిల్లా.పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో జ్యోతిష్యం పేరుతో అర తులం బంగారం చోరీ జరిగింది. సముద్రాల శోభ ఇంటికి వచ్చిన బురిడీ బాబాలు.జ్యోతిష్యం పేరుతో మీ ఇంట్లో సమస్యలు ఉన్నాయి మీకు పూజలు చేసి నయం చేస్తామని, మహిళకు బొట్టు పెడుతూ మత్తుమందు చల్లారు. మహిళా ఒంటిపై ఉన్న అర తులం బంగారం చోరీ చేసి పరార్.ఫోటో ఆధారంగా బాధిత మహిళ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

## గంగమ్మ ఆలయం చుట్టూ సిసి రోడ్డు పనులు ప్రారంభం



**:-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం లోని తానంచర్ల, మాచనపల్లి గ్రామ పరిధిలో ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగినటువంటి గంగమ్మ దేవాలయాన్ని గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఎన్నో ఎండ్లుగా నిర్లక్ష్యానికి గురైన గంగమ్మ దేవాలయాన్ని ఆలయ ప్రధాన కర్త యాసారపు లింగయ్య, బొల్క గంగయ్య విజ్ఞప్తి మేరకు మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి ఈ విషయాన్ని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి తెలియజేయడం జరిగింది.తక్షణమే స్పందించి ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణానికి డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ శ్రీకారం చుట్టడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి తెలియజేసినటువంటి మరిపెడ మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి కి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి ఆలయ ప్రధాన కర్త యాసారపు లింగయ్య, ఉమ్మడి తనంచర్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాంకుడోతు రవి నాయక్, వాల్యతండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగ నాయక్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీగా సుందర్ రాజును గెలిపించాలి

**:-తొర్రూరు** :ఈనెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్త,సాహితీవేత్త దొనికెన కుమారస్వామి పిలుపునిచ్చారు. సుందర్ రాజుకు మద్దతుగా తొర్రూరు మండల పరిధిలోని ఓటర్లను కలుస్తూ, సుందర్ రాజు యొక్క చారిత్రాత్మక విజయం కోసం దొనికెన విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సుందర్ రాజు తన వంతుగా విశేష కృషి చేయడమే కాకుండా ఎంతో మందిని ముందుండి నడిపించిన నాయకుడని అన్నారు. సహృదయుడు, సమస్యలు ఏవైనా సానుకూలంగా స్పందించి, పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసే వ్యక్తి సుందర్ రాజని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు అన్ని విధాలా భద్రత ఉంటుందని,ప్రైవేటు ఉపాధ్యా యులకు అలాంటి అవకాశాలు తక్కువని అంతేకాకుండా ప్రైవేటు యాజమాన్యాలకు కూడా ఎన్నో సమ స్యలు ఉన్నాయనే విషయం అందరూ అంగీకరించేదేనని, అందుకే ప్రైవేటు యాజమాన్యాలు, సిబ్బంది తరఫున కొట్లాడటానికే కాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల పక్షాన కూడా పోరాడే శక్తి గల సుందర్ రాజుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు సమస్యల పరిష్కారం కోసం పోరాడటానికి పరిమితులు, ఆంక్షలు ఉండవచ్చేమో కానీ ప్రైవేటు వారికి అలాంటి అవకాశాలు తక్కువని అందుకే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడటానికి అన్ని విధాలా అవకాశాలు, అర్హతలున్న సుందర్ రాజును గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా అవకాశం వచ్చేటట్లుగా కృషి చేయడమే కాకుండా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ప్రైవేటు యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు రాజ్యాంగ పరంగా ఓటును కల్పించి గుర్తింపును కలిగించడంలో సహకరించిన సుందర్ రాజును గెలిపించుకొని మన ప్రతినిధిగా శాసనమండలికి పంపి కృతజ్ఞతను చాటుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ నెల 27వ తేదీన ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎన్నికలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెల్లువలా తరలివచ్చి బ్యాలెట్ పేపర్ లోని చివరి నంబరైన 19 ప్రక్కన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కుమారస్వామి కోరారు.



## ఫ్లెక్సీ ప్రింటింగ్ ను ప్రారంభించిన



**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికిన పెద్ద బోయిన గణేష్ రమ్య**

**:-హనుమకొండ** :హనుమకొండ జిల్లా కేంద్రంలో డబ్బాలు కాలనీలో అంగరంగ వైభవంగా పెద్ద బోయిన గణేష్ రమ్య ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ప్రారంభోత్సవానికి స్వాగతం పలకగా వారు షాపుని ప్రారంభించారు ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రజలకు అందుబాటులో అతి తక్కువ రేట్ లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గణేష్ రెండవ షాపుని ప్రారంభించడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు మొదటి షాపు నైమ్ నగర్ లో ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలకు జెండాలు ఫ్లెక్సీలు అందుబాటులో ఉంటాయని రమ్య గణేష్ మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద పోయిన కొమరయ్య వినోద సాయి శ్రీ స్మైలీ పెద్ద బోయిన శ్రీకాంత్ సుప్రియ యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ఎల్ఐసి కుమార్ రాజు ఆబోతు అవిలయ లలిత బంధుమిత్రులు వివిధ అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి.సి లను గెలిపించండి
# బి.సి ఎమ్మెల్సీల గెలుపు రాజ్యాధికారానికి తొలి మెట్టు

**టీచర్ ఎమ్మెల్సీ లో సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ వెంకటస్వామి కి ఓట్లు వేయండి**
**ఎమ్మెల్సీ ఎన్నికలను బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక**
**ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**
**బి.సి. సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ** :ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బి.సి అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని, బి.సి లను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని, రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వండకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం సాధించడం ఖాయమన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓట్లు మాత్రమే ఆధిపత్య వర్గాల వారివి ఉన్నాయని, 24 వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉన్నాయని, ఐదు శాతం కూడా లేని ఆధిపత్య వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం బహుజనులలో ఆరుగురు పోటీలో ఉన్నారని, దీంతో బహుజనుల ఓట్లు బి.సి లకు వేసుకుంటే విజయం సాధించుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ 77 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో అన్ని రకాలుగా దోపిడీకి గురైన బి.సి సమాజం రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో తెలంగాణలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని అన్నారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ విద్యా వేత్తతో పాటు ప్రైవేట్ రంగంలో విద్యార్థుల బాధలు తెలిసినవాడని, ప్రభుత్వ విద్యను క్రమంగా నాశనం చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ రంగంలో చదువుతున్న విద్యార్థులకు చేయాల్సిన సహకారం చేయకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఎదగకుండా చేస్తుందని, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ము కాస్తున్న పాలకులు చిన్న విద్యా సంస్థలను నాశనం చేస్తున్న క్రమంలో సుందర్ రాజ్ లాంటి నాయకున్ని శాసన మండలికి పంపాల్సిన అవసరముందని అన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన మరో అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామికి బహుజనులు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. టీచర్ ఎమ్మెల్సీ అంటే ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులే అనే సాంప్రదాయాన్ని బద్దలు కొడుతూ కాకతీయ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా రాజీనామా చేసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న డాక్టర్ వెంకటస్వామి కంపెన్సటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ కు ప్రాతినిధ్యం వహిస్తూ పోటీలో ఉన్నాడని, సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ వెంకటస్వామి లాంటి మేధావులను చట్టసభలకు పంపాల్సిన అవసరాన్ని బహుజనులు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అన్నారు. బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్టసభలలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, 17 మంది పార్లమెంట్ సభ్యులలో 10 ఎంపీలు ఉన్నారని, మళ్లీ తెలంగాణలో ఆధిపత్య వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోలా జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యతను చూపెట్టి బీసీల శక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ కార్యదర్శి ఎదునూరి రాజమౌళి మాట్లాడుతూ బి.సిల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోనుందని, బీసీల గెలుపు రాజకీయాలకు మలుపన్నారు. బీసీలు గెలువడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. ప్రతి బి.సి బాధ్యత తీసుకొని అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మేర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్, బీసీ ఐక్య సంరక్షణ సమితి జాతీయ కార్యదర్శి ఎదునూరి రాజమౌళి, ముదురాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, కుమ్మరి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందికొండ వేణుగోపాల్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాని శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఓడితల రాము, పంజాల మధు, పులి మోహన్, భీమన్న, గణేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు తగ్గిస్తే సమ్మె చేస్తాం..మంత్రి సీతక్కకి
# వినతిపత్రం అందజేసిన డైలీ వేజ్ ,ఔట్ సోర్సింగ్ వర్కర్లు



**మణుగూరు** :గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు ప్రస్తుతం జిల్లా కలెక్టర్ సర్కులర్ ప్రకారం ఇస్తున్న జీతాలను తగ్గించాలనే ప్రభుత్వ చర్యలను వెంటనే నిలిపివేయాలని మరియుఇంటర్ లేదంటే నిరడిగ్రీపోస్టుమెట్రింక్ హాస్టల్స్ లోపనిచేస్తున్న ఔట్ సోర్సింగ్వర్కర్లకు జీవో నెంబర్ 60ప్ర కారం నెలకు15600/- వేతనం ఇవ్వాలనికోరుతు మణు గూ రులో గ్రామ్నినాభివృద్ధిశాఖమంత్రిసీతక్కకు సిఐటియు నా య కు లు అందజేశారు. సమస్యలుపరిష్కారంచేయకుంటే నిర వధిక సమ్మె చేస్తామని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో హాస్ట ల్ డైలీ వేజ్ వర్కర్లు ,ఔట్ సోర్సింగ్ వర్కర్ల సమస్యలను ఈ సందర్భంగాసిఐటియు జిల్లాకమిటీ సభ్యులు సత్రప ల్లిసాం బశివరావు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకు లుముసలయ్య, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ నాయకురాలు భద్రమ్మ మాట్లాడారు. ప్రస్తుతం 26 వేల జీతం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 64 అమలు చేయడం ద్వారా 11700 జీతాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటుందని ఈ చర్యలను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని సిఐటియు పేర్కొన్నది. ఆర్థిక శాఖ అడ్డంకులు పేరుతోటి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన కార్మికుల పొట్ట కొట్టే పనులు చేస్తుందని సిఐటియు విమర్శించింది. గత 30 సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు జీవో ప్రకారం వేతనాలు పొందుతున్న కార్మికులకు ఇప్పుడు కొత్తగా 64 జీవో అమలు చేయడం విడ్డూరంగా ఉందని సిఐటియు పేర్కొన్నది. వేతన రక్షణ చట్టానికి విరుద్ధంగా వేతనాలు తగ్గించడం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది.ఎం పి హెచ్ వర్కర్లకు 12500 వచ్చేజీతాన్ని 9200/-తగ్గించారని తెలిపారు. ఎక్కడైనా ప్రభుత్వాలు వేతనాలు పెంచుతాయి గాని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న వేతనాల్ని తగ్గించే చర్యలకు పూనుకోవడం అత్యంత దుర్మార్గమని సిఐటియు పేర్కొన్నది. వేతన భద్రత, ఉద్యోగ భద్రత కల్పించవలసిన ప్రభుత్వం ఒకవైపు కొత్త మెనూ ప్రవేశపెట్టి పని భారాన్ని పెంచిందని ,మరణించిన కార్మికుల స్థానంలో కొత్త వాళ్లను తీసుకోకుండా ఉన్నవారిపైనే పని భారం వేస్తున్నారని రోజుకి 8 గంటల పని విధానం అమలు కావడం లేదని 12 గంటల పైగా కార్మికులు కష్టపడుతున్నారని సిఐటియు పేర్కొన్నది .డైలీ వేస్ కార్మికులు లేకపోతే ఒక్క ఆశ్రమ పాఠశాల కూడా ప్రభుత్వం నిర్వహించలేదని గిరిజన విద్యార్థుల విద్య పట్ల, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుందని సిఐటియు ప్రభుత్వంపై మండి పడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారమే యధావిధిగా జీతాలు చెల్లించాలని మంత్రికి ఇచ్చినవినతిపత్రంలో సిఐటియు పేర్కొన్నది. దీనిపైస్పందించిన మంత్రి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికితీసుకెళ్ళిపరిష్కారం చేస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంల ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు కొండ్రు గౌరీ, చంద్రయ్య, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా
# ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హమ్దాన్







**తేదీ, ఫిబ్రవరి, 23, 2025 నిర్మల్ జిల్లా :** భైంసా పట్టణములోని నోబల్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హమ్దాన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు మరియు ఉద్యోగులకు బాసట. పెండింగ్ లో ఉన్న ప్రైవేటు జూనియర్. డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాల ఫీజు రీ-ఎంబర్స్మెంట్ (%=ఖీ%) బకాయిలు వెంటనే విడుదలకై కృషి మరియు రాబోయే విద్యాసంవత్సరం నుండి ప్రతి 3 నెలలకు క్రమం తప్పకుండా ఫీజు రీ-ఎంబర్స్మెంట్ విడుదలకై చొరవ తీసుకుంటాపే. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పిస్తూ, వారికి కనీస వేతనం వచ్చేవిధంగా భరోసా కల్పించడం మరియు మహిళా ఉద్యోగులకు 40 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ప్రభుత్వం ఇచ్చేలా కృషి. చేస్తా అన్నారు వివిఎన్ఆర్ ఫౌండేషన్ నుండి ప్రతి ఒక్కరికి 3 లక్షల రూ?ల వ్యక్తిగత ప్రమాదభీమా చెల్లింపు, చేస్తామని హామీ ఇచ్చారు.
తాహిర్ బిన్ హమ్దాన్ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరియు మీ అమూల్యమైన ఓటును ఇతర అభ్యర్థులకు వేసి వృధా చేసుకోవద్దని అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్రెడ్డి విద్యా సేవలను ప్రస్తావించారు. భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి కల్పించేందుకు వీలుగా పట్టభద్రుల ఓటర్లు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఫిబ్రవరి 27న నరేంద్రరెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.మరియు మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ జి. మురళి గౌర్, ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్. మరియు అహ్మద్ మోహియుద్దీన్, అహ్మద్ ఖాన్, అధిక సంఖ్యలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఓదెల : ఫిబ్రవరి 23** :పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో కతేరసాల మల్లన్న స్వామి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణరావు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డు....

**మాజీ మంత్రి జోగు రామన్న చేతులమీదుగా అవార్డు తీసుకున్న ఝాడే అనిల్ కుమార్.**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 23, :**అఖిల భారతీయ అంబేద్కర్ సాహిత్య, సంస్కృతి పరిరక్షణ మహా మండలి,ప్రాథమిక హక్కుల సమాజ సేవా సమితి ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ సంత్ గురు రవిదాస్ ఫెస్టివల్ 2025 ను పురస్కరించు కొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డు తీసుకు న్న ఝాడే. అనిల్ కుమార్ కి హృదయ పూర్వక అభినందనలు. రాజ్యాంగ అవగహన వేదిక జిల్లా కమిటీ తరపున 2012 నుంచి 2025వరకు మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్ర మాలు నిర్వహిస్తున్నందుకు, సామాజిక కార్యక్రమాలు చేస్తూ. ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేం దుకు కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు నాకు ఇవ్వడం జరిగింది. ఆ సంస్థకు రాష్ట్ర అధ్యక్షులు ఆయు మధు బావల్ కర్ కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## మేకల నవీన్ - నీలిమల వివాహానికి హాజరైన నల్గొండ సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**మిర్యాలగూడ డివిజన్ : ఫిబ్రవరి 23,** :మిర్యాలగూడ మండలం బాదలపురం గ్రామంలోని వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన నల్ల మేకల రామకోటయ్య కుమారుడు నవీన్ - నీలిమ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి రాము,, లింగంపల్లి శివ,అనిల్ చందు,రాచూరి శీను,నల్ల మేకల వెంకులు, గొర్రె బద్రి, ఆవిరెండ్ల జన్నయ్య, చినాలి ఇద్దయ్య,బంటు మహేష్, రాచూరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడుదాం

**పాలమూరు, ఫిబ్రవరి 23** : కేంద్రం కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని, ఇందుకు గ్రామ స్థాయి నుంచే కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు. దీప్లానాయక్, పి.జగన్ అధ్యక్షత వహించగా, జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల పెంపుకోసం బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు లేవన్నారు. పైగా యాజమాన్యాలు తెచ్చిన లేబర్ కోడ్ల అమలు జరపాలని సరళీకృత విధానాలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారన్నారు. 12 గంటల పని విధానంపై కార్పొరేట్లు పదేపదే మాట్లాడుతున్నారని, క్షేత్ర స్థాయిలో సేవలు అందించే ఆశ, అంగన్‌వాడీలు, వీవోఏలు, మధ్యాహ్న భోజనం తదితర స్కీం వర్కర్ల అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు చేయలేదన్నారు. కార్మిక సంఘాలు రూ.26 వేల వేతనం ఇవ్వాలని అడుగుతుంటే.. రోజుకు రూ.178 వేతనం సరిపోతుందన్న మోదీ మాటలు విస్మయం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణకు విద్యా, వైద్యం నిర్వహణకు నిధులు లేవన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ?ధరలు చట్టబద్ధం చేసే ఎమ్మెస్పీ చట్టం తెచ్చేదే లేదని, రైతుల ఆత్మహత్యల నివారణకు బడ్జెట్ కేటాయించలేదన్నారు. సబ్సిడీల కోతపెట్టి ధరల పెరుగుదలకు కారణమయ్యే బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి గత బడ్జెట్ కన్నా నిధులు తగ్గించి, తీరని నష్టం చేకూర్చిందన్నారు. కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలు ఐక్యతతో ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయి నుంచి పోరాటాలు చేయాలన్నారు. తెలంగాణకు బడ్జెట్‌లో తగిన మోతాదులో నిధులు ఇవ్వాలని కిల్లె గోపాల్, కురుమూర్తి అన్నారు. బడ్జెట్‌లో రూ.7 లక్షల కోట్లు కార్పొరేట్లకు కేటాయించి ఆదాని, అంబానీల ప్రభుత్వంగా గుర్తింపు పొందారన్నారు. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్, తదితర వాటి కోసం బడ్జెట్ రూపొందించలేదన్నారు. విద్య, వైద్యం, బ్యాంకులు, జీవితబీమా సంస్థలను వందశాతం ఎఫ్‌డీఐలను ప్రైవేటీకరించడానికి పూనుకుందని విమర్శించారు. కార్యక్రమంలో వీరాంజనేయులు, గోనెల ఆంజనేయులు, సాధన, మహాలక్ష్మి, భాగ్య, భగవంతు, కేశవులు, సావిత్రి, పద్మ, సాయిలు, విష్ణు పాల్గొన్నారు.

# వందర్ గుట్ట తండలో శ్రీ సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి కృషి: రాజ్ కుమార్ రెడ్డి

### గిరిజన సాంప్రదాయ పద్ధతిలో రాజ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం





**నారాయణపేట: ఫిబ్రవరి 23** :వందర్ గుట్ట తండలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం వందర్ గుట్ట తండను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనులు సాంప్రదాయ పద్ధతిలో రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యుల కు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి నోచుకోలేదని, సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని వందర్ గుట్ట తండకు చెందిన పెద్దలు తనను కలిసి విన్నవించారని తెలిపారు. తండ పెద్దల విజ్ఞప్తి మేరకు సందర్శించి దేవాలయ నిర్మాణానికి తనవంతు పాటుపడతానని హామీనిచ్చారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించడంతో తండ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు, యువకులు, గ్రామ పెద్దలు గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ రాజ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శాలువలతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వందర్ గుట్ట తండకు చెందిన మాజీ ఎంపీటీసి లాలునాయక్, మాజీ ఉప సర్పంచ్ వచ్యానాయక్, బాలునాయక్, గణేష్ నాయక్, సురేష్ నాయక్, శ్రీను నాయక్, నర్సింహ, నీలారామ్, లక్ష్మి, వినోద్, ఫౌండేషన్ సభ్యులు గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, జె.నర్సింహనాయుడు, ఎం.సంతోష్, అశోక్, మేంగ్జీ నందుకుమార్, అధిక సంఖ్యలో గిరిజన మహిళలు, యువతులు, యువకులు, తండ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం బాలుడు మృతి



**జోగులాంబ గద్వాల అల్లంపూర్. ఫిబ్రవరి 23** కుక్క కరిచిందని ఆస్పత్రికి వెళితే చిన్న గాయమే అని వైద్యులు తిరిగి వెనక్కి పంపించడంతో కొన్ని రోజుల తర్వాత ఓ బాబు మృతి చెందాడు. ఈ సంఘటన అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే క్యాతూర్ గ్రామానికి చెందిన సాయికుమార్. వెంకటలక్ష్మి. దంపతులకు హర్షవర్ధన్(4) హర్షిత (3) ఇద్దరు పిల్లలు ఉన్నారు. జనవరి 22న వారిద్దరూ పిల్లల్ని కుక్క కాటుకరిచింది. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇద్దరినీ గ్రామంలోని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. పాపకు మాత్రమే ట్రీట్మెంట్ ఇవ్వగా బాబుకి చిన్న గాయమే పడిందని. ఏం కాదని డాక్టర్లు చెప్పడంతో ఇంటికి తిరిగి వెళ్లారు. పాపకి నయం కాగా రెండు రోజులుగా బాలుడు విచిత్రంగా ప్రవర్తిస్తుండగా తల్లి దండ్రులు ఆంధ్రప్రదేశ్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా బాలుని పరిశీలించిన.డాక్టర్లు కుక్క కాటుకు ట్రీట్మెంట్ చేయకపోవడంతో బతకడం కష్టమని డాక్టర్లు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌కి తీసుకెళ్లిన లాభం లేకుండా పోయింది.దీంతో హర్షవర్ధన్ ఆదివారం మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ కొడుకు ప్రాణాలు పోయాయని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన క్యాతూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. విషయం తెలుసుకున్న అల్లంపూర్ ఎస్సై క్యాతూర్ ప్రభు త్వం ఆసుపత్రికి చేరుకొని. తల్లిదండ్రులతో మాట్లాడి బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగాశ్రీ సంత్ గాడ్గే బాబా 149వ జయంతి ఉత్సవాలు



**గుర్రంపోడు : ఫిబ్రవరి 23:**
దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంత్ గాడ్గే మహారాజ్ 149వ జయంతి ఉత్సవా లు ఘనంగా జరిగాయి.ఆయన చిత్ర పటానికిపూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిశ్రీ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గాడ్గే బాబాను ప్రఖ్యాతు డైన సంఘ సంస్కర్త, సంచార బిక్షవు గ్రామాలలో శుభ్రత, తోటి వారికి సహాయపడే లక్షణం, సేవా వంటి కార్యక్రమము లను చేస్తూ ఆధ్యాత్మిక చైతన్యం, స్వచ్ఛత ఉద్యమం, కుల నిర్మూలన, విద్యా దానం వంటి కార్యక్రమాలను విస్తృతముగా ప్రచారం చేశారు. మహాత్మా జ్యోతిరావ్‌పూలే.అనంతరం అత్యంత సామజిక కార్య కర్తగా పేరు పొందారు, ఆయనను ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు సేవా భావంతో ముందుకు నడవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమ సంఘం నాయకులు చోళ్ళేటి భాస్కర చారి, లౌడ్య బాషా నాయక్, కూరెళ్ల కృష్ణ చారి, వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను ఆర్మీ, పున్న వెంకటేశ్వర్లు, జి లక్ష్మణ్, మేర సంఘంగణేష్,హరి,గోపి నాయక్, ఆర్ సుధాకర్, మేధర సంఘం వెంకటయ్య,శేఖర్ పాల్గొన్నారు.

# కురసాల కన్నబాబు కు శుభాకాంక్షల వెల్లువ...



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు,ఫిబ్రవరి 23,**
విశాఖపట్నం మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ మాజీ మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భీమిలి అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్య నారాయణ, విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకటకుమారి, అరకు పార్లమెంటు సభ్యురాలు తనుజా రాణి,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చిన్న శ్రీను),మాజీ డిప్యూటీ సీఎం శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్,శాసనమండలి సభ్యురాలు వైఎస ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యేలు,సమన్వయకర్తలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరే టర్లు, వార్డు అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఎస్ఆర్ కార్యక్రమం...




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 23 :**
క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ సాలూరు బ్రాంచ్ వారు సామాజిక బాధ్యత లో భాగంగా సాలూరు పట్టణం పోలీస్ స్టేషన్ కు ప్రజల సౌలభ్యం కొరకు వాటర్ ప్యూరిఫైర్ కం డిస్పెంచేర్, 3సీటర్స్ స్టీల్ సోపాలు 2, అందించారు. క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ వెంకట రమణ ,రీజనల్ ఆఫీసర్ రమేష్ బాబు ,ఏరియా మేనేజర్ పీ.చక్రధర్ రావు ,బ్రాంచ్ మేనేజర్ పి.గోపాల్ స్థానిక బ్రాంచ్ సిబ్బంది, సాలూరు పి.ఎస్ సిఐ బిఅప్పలనాయుడు,ఎస్ఐ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. వారి కార్యకలాపాలను అభినందించారు. కంపెని కార్య కలాపాలు 18 రాష్ట్రాలలో విస్త రించి ఉన్నవి మొత్తం 2031 బ్రాంచీలు ఉన్నాయని,అన్నీ బ్రాంచిల పరిధిలో ఈ కార్యక్ర మాలు నిర్వహిస్తూ వస్తున్నారు. మన 2 తెలుగు రాష్ట్రాలలో ఉన్న 62 బ్రాంచ్ ల పరిధిలో గల పోలీస్ స్టేషన్ లకు, ప్రభుత్వ ఆసుపత్రులకు, స్కూళ్ళకు అంగన్వాడి కేంద్రాలకు సీఎస్ఆర్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవసరం ఉన్న మెటీరియల్స్ అందించినట్టు తెలిపారు.

# విద్యార్థులు నవసమాజ నిర్మాతలుగా ఎదగాలి

### కైరళి స్కూల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్.



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 23** (విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి నవసమాజ నిర్మాతలుగా ఎదగాలని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలో బంగారు గడ్డలోని కైరళి స్కూల్ లో 2015 నుంచి 2021 వరకు సెవెంత్ క్లాస్ ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హమీద్‌షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూర్వ విద్యార్థులను సమీకృతం చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ షేక్ అహ్మద్, పూర్వ ఉపాధ్యాయుడు, ఆర్గనైజర్ బాబా షర్ఫోద్దీన్ లను ఈ సందర్భంగా హమీద్ షేక్ అభినందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం మరింత పెంపొందుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత భావి పౌరులని అభివర్ణించారు. ప్రతి విద్యార్థి వారి యొక్క తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, ఆపదలో సాయం చేసిన ఆపన్నులను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దని కోరారు. కైరళి స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ మెరుగైన ఫలితాలను కనబరుస్తున్నా రని అన్నారు. నాణ్యమైన విద్యకు కైరళి స్కూల్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని అభివర్ణించారు. ఇక్కడ చదువుకు న్న విద్యార్థులను వారి టీచర్స్ అకాడమిక్ తో పాటు క్రీడల్లోనూ మెరికల్లా తీర్చి దిద్దుతున్నారని ప్రశంసించారు. రానున్న రోజు ల్లోనూ కైరళి స్కూల్ విద్యార్థులు మరెన్నో విజయాలను సాధించా లని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనమైత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, కైరళి స్కూల్ టీచర్స్ రహీమున్నీసా, రేష్మా, నసీమున్నీసా, బీపాషా, సంధ్యా, కైరళి స్కూల్ పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎన్.బి.ఎం.ఐ నాయకులు



**మేడ్చల్ :**రవీంద్ర నాయక్ కాలనీకి చెందిన కీర్తిశేషులు శ్రీ లక్ష్మణ్ నాయక్ , శ్రీమతి రామావత్ శారద కుమార్తె రామావత్ శ్వేత విష్ణువర్ధన్ గార్ల వివాహ వేడుకలు చంద్రాయన్ గుట్టలోని బండ్లగూడలో ఓ ఆర్ ప్యాలెస్ కల్యాణ మండపం లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ బంజారా మిషన్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ నాయక్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సలహాదారులు రవి రాజ్ రాథోడ్, మురళి నాయక్, మల్కాజ్గిరి శాసనసభ కంటెస్టెడ్ క్యాండిడేట్ శంకర్ నాయక్, రామావత్ భరత్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న చింటు..




**/రేణిగుంట మండలం:** రేణిగుంట లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ధ్యాన పీఠమును దర్శించుకున్నా చింటు భారీ సంఖ్యలో తరలివచ్చిన యువత వీరికి ఆలయ పీఠాధిపతి మూర్తి స్వామి ప్రత్యేక పూజలను అందించి అమ్మవారి దర్శనాన్ని ప్రసాదించారు అమ్మవారి దర్శనం అనుగ్రహం కొరకు అలాగే మూర్తి స్వామి యొక్క ఆశీర్వాదాలు పొందేందుకు విచ్చేసిన చింటూ అమ్మవారి దర్శనానికి ఆలయానికి విచ్చేసిన చింటూ కు భారీగా తరలివచ్చిన ప్రతి యొక్క యువతకు అమ్మ అనుగ్రహం పొంది అంత మంచే జరగాలని మూర్తి స్వామి ఈ శుభ సందర్భంగా తెలిపారు.

## ఎలక్ట్రీషన్ బాసం రాజుశెట్టిని పరామర్శించిన ప్రముఖ సంఘాసేవకుడా పరంజ్యోతి



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 23:** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేగుంట గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ బాసం రాజశెట్టి ని మిత్రుడు, ప్రముఖ సంఘసేవకులు అయిత పరంజ్యోతి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పరం జ్యోతితో పాటు సొసైటీ డైరెక్టర్ రఘురాములు, సుధాకర్,రామలింగం,కార్తీక్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 23:**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో గురుకుల ప్రవేశ పరీక్ష కై ఎస్టి గురుకుల క్రీడా పాఠశాల , ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు, విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటల నుంచి కేంద్రాలకు తరలివచ్చారు, వారికి ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పరిశీలించిన అనంతరం కేంద్రాలకు అనుమతించారు, పరీక్ష కేంద్రాల వద్ద చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఏడవ వార్షికోత్సవం



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 23,:** చేగుంట మండలం చందాయి పేట్ గ్రామంలో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఏడవ వార్షికోత్సవం యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాదవల కులదైవమైన మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ప్రతి ఏటా మాఘమాసం ముందర పండుగ జ జరుపుకుంటా మని తెలియజేశారు. ఉదయం నుండి మల్లన్న ఆలయంలో హెూమం ప్రత్యేక పూజలు, నిర్వహించి, గంగకు పోవడం జరుగుతుందని, సాయంత్రం గ్రామంలో ఉన్న యాదవ్ ల ప్రతి ఇంటి నుండి స్వామి వారికి గంపలు, బోనాలు, ఒగ్గు కళాకారుల చేత నృత్య ప్రదర్శనతో గుడి వద్దకు చేరుకొని స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారి అనుగ్రహం పొందడం జరుగుతుందని ఆలయ నిర్వాణ కార్యకర్తలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు,నిర్వహణ కార్యకర్తలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసవరావు నియామకం హర్షనీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**.//మేడ్చల్ కాప్రా:** మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధు లు బోధించిన ప్రొఫెసర్ వెంకట బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్ లర్ గా నియామకం కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమల నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రొఫెసర్ బసవరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సారథ్యం



వహించే ఉప్పల్ నియోజకవర్గం లో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ బాధ్యతలు నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధిలో ప్రొఫెసర్ బసవరావు సూచనలు సలహాలతో ముందుకు వెళ్లే వారమని గుర్తు చేసుకున్నారు. తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు వైస్ ఛాన్సలర్ బసవరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్, తిరుమలానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, అమర్, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్..?

### పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..?
### అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం
### విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు

**ఖమ్మం జిల్లా :**ఖమ్మం, తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన




విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ ఐ ఫిబ్రవరి 6, 2025 న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు తీర్చే వ్యక్తి ఊట్కూరు నరేందర్ రెడ్డి

### పట్టభద్రులందరూ ఊట్కూరు నరేందర్ రెడ్డిని గెలిపించండి
### మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ :**ఇల్లంతకుంట మండల కేంద్రం లోని ఆర్యవైశ్య భవన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మానకొండూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల



ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు, రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో కి విస్తృతంగా చేరవేయాలని అన్నారు. నరేందర్ రెడ్డి 5000 మందికి ఉద్యోగాలు ఇచ్చాడని నరేందర్ రెడ్డి లాంటి నాయకుడు గెలిస్తే నిరుద్యోగులకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి రమణా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల వెంకట్, అంతగిరి వినయ్, ఏ.ఎం.సిడైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు,మాజీసర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజిల్ ఒంటిపై పోసుకొని అక్కడికక్కడే మృతి

### మృతుల్లో ఒక ఆడ ఒక మగ

**కొండపాక/కుక్కునూరు పల్లి మండల్ :**రాజీవ్ రహదారి పక్కన తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి సుమారు 11 గంటల 45 నిమిషాలకు ఒక ఆడ ఒక మగ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చోటుచేసుకుంది. కుక్కునూరు పల్లె ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట సాయి విద్యానగర్కు చెందిన శిరోధర్ లక్ష్మి వయసు 55, రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ ఆదర్శనగర్ కి చెందిన శ్రీధర్ 45 శనివారం అర్ధరాత్రి తిమ్మారెడ్డి పల్లె హెూటల్స్ వద్ద రాజీదారి పక్కన ఒంటిపై కిరోషన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అక్కడ గమనించిన



స్థానికులు మంటలు ఆర్పి వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ లక్ష్మి సంఘటన స్థలములను మృతి చెందగా 80% కాలిన గాయాలతో ఉన్న శ్రీధర్ ను టోల్ ప్లాజా అంబులెన్స్ సిబ్బంది సిద్దిపేట ప్రభుత్వ దావకాలలో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనారోగ్య కారణాల వల్లనే లక్ష్మి శ్రీధర్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు, ఇద్దరు ఒకేసారి ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాల గురించి పోలీసులు విచారణ చేస్తున్నామన్నారు, కుకునూరు పల్లి ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తా అన్నారు, మృతులను పోస్టుమార్టం సిద్దిపేట ప్రభుత్వ దావఖానకు తరలించారు.

## కరీంనగర్ ఎం ఎల్ సి జోన్ స్థాయి సమావేశం



**/జహీరాబాద్:** కరీంనగర్ ఎం ఎల్ సి జోన్ స్థాయి సమావేశం ఉపాధ్యాయుల ఎం ఎల్ సి కరీంనగర్ జోన్ లో అశోక్ కుమార్ ను గెలిపించాలి అని జహీరాబాద్ లో బైక్ ర్యాలీ తీసి భవన్ పబ్లిక్ స్కూల్స్ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ఎం ఎల్ సి అభ్యర్థి అశోక్ కుమార్ గారి సతీమణి గీత మాలిని ,సంగారెడ్డి యుటిఎఫ్ అధ్యక్షులు అశోక్ సార్ ,, జిల్లా సెక్రటరీ సాయిలు సార్,, అదేవిదంగా టి పి. టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్,, ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి,,, మరియు సభ్యులు పాల్గొన్నారు.

## నైనిషా జన్మదిన వేడుకల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట//:**తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మనవరాలి నైనిషా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మరియు తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మధుసూదన్ రెడ్డి,స్వామి సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణ - ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల, ఫిబ్రవరి23 :** నియోజకవర్గంలో టీడీపీ దినదినాభివృద్ధి చెందుతుందని, ప్రజాదరణతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో 31, 32 వార్డులతో పాటు మండల పరిధిలోని తోటవారి పా లెం దండయ్య కాలనీకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. నియోజకవర్గంలో ప్రతి ప్రాంతానికీ సంక్షేమాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందజేస్తామని చెప్పారు. పార్టీలో చేరికలతో నూతన ఉత్సాహం కలు గుతుందని చెప్పారు. స్వేచ్ఛ వాతావరణాన్ని ప్రజలకు అందించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌పై భారత్ ఓడిపోవాలని కోరుకున్న ఏకైక భారత ఆటగాడు నువ్వే సామి..!

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు రంగం సిద్ధం అయింది. టోర్నమెంట్‌లోనే హైటెట్ట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం వేయి కళ్లతో ఎదురు చూస్తోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా 2.30 గంటల నుంచి ఈ దాయాదిల పోరు ప్రారంభం కానుంది. ఐసీసీ టోర్నమెంట్స్‌లో ఈవెంట్స్‌లో పాకిస్థాన్‌పై ఇండియాకు మంచి రికార్డ్ ఉన్నప్పటికీ.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం పాక్ కొన్నిసార్లు మనపై పైచేయి సాధించింది.గతంలో ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను ఓడించిన అనుభవం పాకిస్థాన్‌కు ఉంది.ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టును పాకిస్థాన్ ఓడించింది. ఎనిమిదేళ్ల పగ తీర్చుకునేందుకు భారత్ రంగంలోకి దిగనుండగా, మరోసారి భారత్‌పై విజయం సాధించి సెమీస్‌లో అడుగుపెట్టాలని పాకిస్థాన్ భావిస్తోంది.ఈ వేదికపై భారత్-పాకిస్తాన్ జట్లు 28 వన్డే మ్యాచ్‌లలో తల పడ్డాయి. వాటిలో పాకిస్తాన్ 19 మ్యాచ్‌లలో గెలిస్తే.. భారత్ కేవలం 9



మ్యాచ్‌లలో మాత్రమే గెలిచింది. అంటే.. దుబాయ్ గ్రౌండ్‌లో భారత్‌పై డామినేషన్ పాకిస్తాన్‌దే.కాబట్టి టీమిండియా పాకిస్థాన్ జట్టును తేలిగ్గా తీసుకోవద్దని క్రికెట్ పండితులు హెచ్చరిస్తు న్నారు.దేశమంతా భారత జట్టు గెలవాలని ప్రార్థనలు చేస్తున్న వేళ ఓ మాజీ భారత క్రికెటర్ మాత్రం పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోవాలనుందని చెప్పి పెద్ద బాంబు పేల్చాడు. టీమిండియా మాజీ ఆటగాడు అతుల్ వాసన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోవాలని తాను కోరుకుంటున్నానని అతుల్ వాసన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.నేను పాకిస్థాన్ గెలవాలని అనుకుంటున్నా. అప్పుడే మజా వస్తుంది. ఒకవేళ పాకిస్థాన్‌ను గెలవనీయకపోతే ఏం జరుగుతుంది? పాకిస్థాన్ గెలిస్తే అప్పుడే అసలైన పోటీ మొదలవుతుంది. ఇద్దరి మధ్య పోరు సమంగా ఉండాలని అతుల్ వాసన్ అభిప్రాయడపడ్డాడు. అయితే అతుల్ వాసన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అతను చేసిన కామెంట్స్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అతుల్ వాసన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారాయి.

# దుబాయ్ మ్యాచ్ లో గెలుపు వారిదే



దాయాదుల సమరంలో గెలుపెవరిది. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ పైన భారీ అంచనాలు ఉన్నాయి. రోహిత్ టీంలో బ్యాటింగ్ లైనప్ బలంగా కనిపిస్తోంది. అదే విధంగా పాకిస్థాన్ టీం సైతం దూకుడు మీద ఉంది. భారత్ ఓపెనర్లు మంచి ఫాంలో ఉన్నారు. ఇరు జట్లకు ప్రతిష్ఠాత్మక మ్యాచ్ కావటంతో గెలుపు ఎవరికి దక్కుతుందనే అంచనాలు భారీగా కనిపిస్తున్నాయి. ఈ సమయంలోనే పాకిస్థాన్ వెటరన్ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తన అంచనాలను వెల్లడించారు. గెలుపు అవకాశాలు ఎవరివో తేల్చేసారు.గెలుపెవరిదిఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ – పాక్ మ్యాచ్ పైన సీనియర్ క్రికెటర్లు తమ అంచనాలను వెల్లడి స్తున్నారు. ఈ మ్యాచ్ పైన జ్యోతిష్కులు సైతం రంగంలోకి దిగారు. కొందరు భారత్ వైపు.. మరి కొందరు పాకిస్థాన్ కు మద్దతుగా అంచనాలు వెల్లడిస్తున్నారు. ఈ సమయంలోనే పాక్ మాజీ క్రికెటర్ షాహీద్ అఫ్రిదీ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమ్?ఇండియా బలాలు – బలహీనతల గురించి వివరించారు. పాక్ తో పోలిస్తే రోహిత్ టీంలో ఎక్కువ మంచి మ్యాచ్ విన్నర్లు ఉన్నారని.. వీరితో ఎటువంటి పరిస్థితుల్లో అయినా మ్యాచ్ వారి వైపు తిరిగే అవకాశం ఉంటుందని చెప్పుకొచ్చారు.క్రికెట్ ఫీవర్‌పాకిస్థాన్?తో పోలిస్తే భారత్?లో ఎక్కువ మంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారని అఫ్రిది పేర్కొన్నారు. అసలు ప్రస్తుతం పాకిస్థాన్ టీంలో మ్యాచ్ విన్నర్లు లేరని చెప్పారు. టీమ్?ఇండియా బలం మిడిల్, లోయర్ బ్యాటర్లుగా పేర్కొన్నారు. అందుకే భారత్ మ్యాచ్ లను గెలుస్తోందని వివరించారు. చాలా కాలంగా పాకిస్థాన్ ఆటగాళ్లకు అవకాశాలు ఇస్తున్నా, ఎవరూ రాణించటం లేదన్నారు. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసే వారు నిర్దేశించే లక్ష్యం పైన ఫలితం ఆధారపడి ఉంటుందని వివరించారు. అదే విధంగా టీం ఇండియా విజయం సాధించాలంటే బ్యాటర్లు రాణించాల్సి ఉంటుందని చెప్పారు.హైటల్టేజ్ మ్యాచ్‌ఈ మ్యాచ్?కోసం భారత్ , పాకిస్థాన్ ప్లేయర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ తప్ప మిగతా బ్యాటర్లందరూ ప్రాక్టీస్ చేశారు. అలాగే షహీన్ షా అఫ్రిదీ, హరిస్ రౌఫ్ చెరో ఏడు ఓవర్లు బౌలింగ్ చేశారు. పాకిస్థాన్ తాత్కాలిక కోచ్ ఆకిబ్ జావేద్, కెప్టెన్ రిజ్వాన్ ఆటగాళ్లతో చర్చల వేల అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఇటు రోహిత్ టీం పూర్తిగా కసరత్తు చేస్తోంది. పిచ్ కండీషన్లకు అనుగుణంగా తుది టీం సిద్ధమైంది. ఇక, టాస్ నామ మాత్రమేనని.. భారీ స్కోరు చేసిన జట్టుకే విజయం దక్కుతుందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో, ఈ మ్యాచ్ కోసం కోట్లాది మంది క్రికెట్ ఫ్యాన్స్ ఆసక్తితో ఉన్నారు.

# భారత్ పాక్ మ్యాచ్ లో గెలుపెవరిదో తేల్చేసిన ఐఐటీ బాబా

క్రికెట్ ఫ్యాన్స్ కు అసలు మజా మొదలైంది. భారత్ – పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీలో బిగ్ ఫైట్ కు సర్వం సిద్దమైంది. ఈ మ్యాచ్ పైన ఇరు వైపులా భారీ అంచనాలు ఉన్నాయి. దుబాయ్ పిచ్ కండీషన్లు... గత రికార్డులు కీలకంగా మారుతున్నాయి. తుది జట్ట కూర్పు లోనూ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. రెండు జట్లకు ఈ మ్యాచ్ కీలకం కావటంతో జోతిష్యులు రంగంలోకి వస్తున్నారు. తాజాగా ఈ మ్యాచ్ ఫలితం పైన ఐఐటీ బాబా తన అంచనాల ను వెల్లడించారు.బాబా జోస్యందుబాయ్ లో మ్యాచ్ మొదలవుతున్న వేళ జ్యోతిష్కులు ఎంట్రీ ఇస్తున్నారు. ఐఐటీ బాబాగా పాపులర్ అయిన వ్యక్తి అభయ్ సింగ్. ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళా ద్వారా అతను వెలుగులోకి వచ్చాడు. అతను ఒకప్పుడు ఐఐటీ బాంబే నుండి డిగ్రీ పొందిన ఏరోస్పేస్ ఇంజనీర్. అతను కెనడాలో అధిక జీతంతో ఉద్యోగం చేశారు. కుంభమేళాలో ఐఐటీ బాబాగా ఆయన విశేష ప్రాచుర్యం



పొందారు. ఇప్పుడు పాకిస్థాన్ వర్సెస్ ఇండియా హైటల్టేజ్ మ్యాచ్ ఫలితం పై జోస్యం చెప్పాడు. పాకిస్థాన్ విజయం సాధిస్తుందని అంచనాగా వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఈ మ్యాచ్ లో ఇండియా ఓటమి తప్పదని చెప్పుకొచ్చారు, విరాట్ కోహ్లీ, ఇతర ప్లేయర్లు ఎవరు ఎంతమంది ఆడినా టీమిండియాకు పరాజయం తప్పదని గట్టిగా చెబుతున్నారు. తాను ఎన్నిసార్లు చెప్పినా ఫలితం మారదు. ఏం జరగాలని రాసిఉందో అది జరిగి తీరుతుందన్నారు. తాను గెలవదని చెప్పానంటే.. గెలవదు అంతే అని సవాల్ చేస్తున్నారు. దీంతో, అసలు ఈ మ్యాచ్ లో ప్రతీ విభాగంలో పటిష్ఠంగా రెండు జట్లు ఉన్నా, అదే సమయంలో రెండు జట్లలోనూ కొన్ని బలహీనతలు కనిపిస్తున్నాయి.విజయం ఎవరిదిటీం ఇండియాలో ఎక్కువ మంది మ్యాచ్ విన్నర్లు ఉండటం.. తటస్థ గ్రౌండ్ కావటంతో అంచనాలు మారిపోతున్నాయి. ఐఐటీ బాబా పాక్ కు మద్దతుగా జోస్యం చెప్పినా... దుబాయ్ లో క్రికెట్ ఫ్యాన్స్ మాత్రం మెజార్టీ మద్దతు భారత్ కే ఇస్తున్నారు. గ్రౌండ్ రిపోర్టు సైతం భారీ స్కోర్లు ఖాయమని చెబుతున్నాయి. దీంతో, తొలుత బ్యాటింగ్ చేసే టీం నిర్దేశించే లక్ష్యం ఛేజింగ్ టీం కనిపిస్తోంది.

# టీమిండియా గుడ్ న్యూస్..మ్యాచ్‌కు పాకిస్థాన్ స్టార్ ప్లేయర్ దూరం



టీమిండియాతో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ టీంకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆటగాడు , మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ భారత్‌తో జరిగే మ్యాచ్‌కు దూరం కానున్నాడని తెలుస్తోంది. కంటి దురద కారణంగా ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజమ్ ఆడటం లేదని సమాచారం. శనివారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బాబర్ ఆజమ్ హాజరుకాలేదు. దీంతో బాబర్ ఆజమ్ భారత్‌తో జరిగే మ్యాచ్ ఆడేది లేనిది అనుమానంగా మారింది.ఇప్పటికే వెన్నునొప్పి కారణంగా పాకిస్థాన్ జట్టు ఓపెనర్ ఫఖర్ జమాన్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నాడు.ఇప్పుడు బాబర్ ఆజమ్ సైతం కీలక మ్యాచ్‌కు దూరం కానున్నాడు.ఒకవేళ బాబర్ ఆడకపోతే అది పాకిస్థాన్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బే.న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బాబర్ ఆజమ్ అర్ధ సెంచరీతో రాణించాడు. జట్టు మొత్తం వైఫల్యం చెందినప్పటికీ, బాబర్ ఆజమ్ ఒక్కడే క్రీజులో నిలదొక్కుకుని అర్ధ సెంచరీ చేశాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడిపోవడంతో ఆ జట్టుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతో కీలకమైన భారత్ మ్యాచ్‌కు ముందు ఆ జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఇటువంటి సమయంలోనే బాబర్ ఆజమ్ కూడా దూరంగా కావడం ఆ జట్టుకు పెద్ద లోటే అని చెప్పాలి. బ్యాట్స్‌మెన్స్‌తో పాటు, బౌలర్లు సైతం గాడిలో పడాలని పాకిస్థాన్ కెప్టెన్ రిజ్వాన్ కోరుకుంటున్నాడు.ఛావా" సినిమా చూసొచ్చి.. రోడ్లపై రెచ్చిపోయి.. ముస్లింల పేర్లు కనబడితే..ఇక భారత్ జట్టు విషయానికి వస్తే..మొదటి మ్యాచ్‌లో గెలిచి మంచి జోష్‌లో కనిపింస్తోంది. షమీ బౌలింగ్‌లో అదరగొట్టగా, బ్యాటింగ్‌లో గిల్ సెంచరీతో రాణించాడు.అయితే కీలకమైన పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు టీమిండియా జట్టులో రెండు మార్పులు చేయబోతుంది. పాకిస్థాన్‌తో ఆడే లేదు.

# జట్టులో ఎందుకన్నారు.. ఇప్పుడు అతనే కాపాడాడు



ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించారు.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్‌కు శుభారంభం దక్కింది. భారత బౌలర్లు వికెట్ల కోసం తీవ్రంగా శ్రమిస్తున్న సమయంలో పాకిస్థాన్‌కు మంచి ఆరంభం లభించింది.9 ఓవర్ల వరకు పాక్ వికెట్ కోల్పోకుండా ఆడింది.అయితే 9వ ఓవర్లో బాబర్ ఆజాను హార్దిక్ పెవిలియన్‌కు పంపాడు.ఆ తర్వాతి ఓవర్లోనే పాకిస్థాన్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. 10వ ఓవర్ రెండో బంతికి ఇమామ్ ఉల్ హక్ 1 పరుగు కోసం ప్రయత్నిస్తూ రనౌట్ అయ్యాడు. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ సౌద్ షకీల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు.అయితే వీరిద్దరి భాగస్వామ్యానికి అక్షర్ పటేల్ తెరదించాడు. అద్భుతమైన డెలివరీతో మహ్మద్ రిజ్వాన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మరోవైపు అర్ధ సెంచరీ చేసి జోష్ మీద కనిపించిన సౌద్ షకీల్‌ను హార్దిక్ పాండ్యా అవుట్ చేశాడు.ఆ తర్వాత కుల్దీప్ మాయజాలం మొదలైంది.సల్మాన్ ఆఘా, షాహీన్ అఫ్రిది,నసీమ్ షా వికెట్లను తీసి పాకిస్థాన్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు.అయితే చివర్లో పాకిస్థాన్ టెయిలెండర్లు బ్యాట్ ఝుళిపించడంతో పాక్ 240 మార్క్‌ను అందుకుంది. అయితే ఈ మ్యాచ్‌ను మలుపు తిప్పింది కుల్దీప్ యాదవ్ అని చెప్పాలి.తన స్పిన్‌తో పాక్ బ్యాట్స్‌మెన్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌కు ముందు కుల్దీప్ యాదవ్ టీంలో ఉంటాడా లేదా అనే ప్రశ్న ఉత్పన్నం అయింది. ఎందుకంటే బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ పెద్దగా రాణించలేదు.

దీంతో అతని స్థానంలో వరుణ్ చక్రవర్తిని తీసుకుంటున్నారనే ప్రచారం జరిగింది.కానీ కుల్దీప్ యాదవ్‌పై నమ్మకం ఉంచిన రోహిత్ శర్మ,అతన్ని జట్టులో కొనసాగించారు. కెప్టెన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని కుల్దీప్ యాదవ్ నిలబెట్టుకుంటూ మూడు ప్రధాన వికెట్లను తీసి పాకిస్థాన్ తక్కువ స్కోర్‌కు పరిమితం అయ్యేలా చూడటంలో తన వంతు పాత్ర పోషించాడు.కుల్దీప్ యాదవ్ 3,హార్దిక్ 2,అక్షర్ పటేల్ 1,జడేజా 1,హర్షిత్ రాణా 1 వికెట్ తీశారు.

## టాస్ గెలిచిన పాకిస్తాన్-ఏం ఎంచుకుందంటే ?



భారత్, పాకిస్తాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ ఫీల్డింగ్ చేయబోతోంది. మందకొడిగా ఉన్న పిచ్ పై తొలుత బ్యాటింగ్ చేయడమే మంచిదని ఇరుజట్లూ భావిస్తున్న తరుణంలో టాస్ కీలకంగా మారింది. దీంతో టాస్ గెలవగానే పాక్ కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ ఏలో ఉన్న భారత్, పాకిస్తాన్ జట్లు తొలిసారి టోర్నీలో తలపడుతున్నాయి. అలాగే ఇరు జట్లలో చాలా మంది క్రికెటర్లు తొలిసారి పరస్పరం తలపడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ ఇప్పటికే బంగ్లాదేశ్ పై గెలిచిన జట్టునే ఈ మ్యాచ్ కూ కొనసాగిస్తోంది. కానీ పాకిస్తాన్ మాత్రం ఓ మార్పు చేసింది. టోర్నీకి దూరమైన ఓపెనర్ ఫఖర్ జమాన్ స్థానంలో ఇమాముల్ హక్ ను తీసుకుంది. ఇది మినహా ఇతర మార్పులేవీ లేవు.పిచ్ తో సంబంధం లేకుండా మంచి స్కోరు చేయడమే తమ ముందున్న లక్ష్యమని టాస్ గెలిచాక పాకిస్తాన్ కెప్టెన్ రిజ్వాన్ తెలిపాడు. ఐసీసీ టోర్నీల్లో ప్రతీ మ్యాచ్ ముఖ్యమేనని, తమ కుర్రవాళ్లు మంచి ప్రదర్శన ఇస్తారని భావిస్తున్నట్లు వెల్లడించాడు. దుబాయ్ పిచ్ పై తమ క్రికెటర్లకు అవగాహన ఉందని, ఇక్కడి పరిస్థితులు వారికి అలవాటేనన్నాడు. గతంలో ఏం జరిగిందో వదిలేసి ఈ మ్యాచ్ పై తాము దృష్టిపెడుతున్నట్లు రిజ్వాన్ చెప్పుకొచ్చాడు. కుంభమేళలో ఘోరం..మహిళల స్నానాల ఫొటోలు, నగ్న వీడియోలు రికార్డు చేసి ఆ పనికుంభమేళలో ఘోరం..మహిళల స్నానాల ఫొటోలు, నగ్న వీడియోలు రికార్డు చేసి ఆ పనిమరోవైపు భారత కెప్టెన్ రోహిత్ శర్మ.. తాము గతంలో ఆడిన వికెట్ లాగే ఈ పిచ్ కూడా ఉందన్నాడు. బ్యాటింగ్ ఆర్డర్ లో అనుభవజ్ఞులతో కూడిన తమ జట్టుకు పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా స్పందించాలో తెలుసన్నాడు. గత మ్యాచ్ లో పరుగుల ఛేదన కష్టంగా మారినా తమ కుర్రవాళ్లు అద్భుతంగా రాణించి మ్యాచ్ ముగించారన్నాడు. ఈ మ్యాచ్ లోనూ పరిస్థితులతో సంబంధం లేకుండా వారు మంచి ప్రదర్శన ఇస్తారని రోహిత్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌లో వివాదం..స్టార్ హీరోలు డిష్యూం డిష్యూం..బ్యాట్ విసిరి



సెలబ్రిటీ క్రికెట్ లీగ్– 2025 రసవత్తరంగా సాగుతోంది.సెలబ్రిటీ లీగ్ , సాధారణ క్రికెట్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా జరుగుతోంది. తెలుగు వారియర్స్‌తో పాటు కర్ణాటక బుల్డోజర్స్, చెన్నై రైనోస్, బెంగాల్ టైగర్స్, భోజ్ పురి దబంగ్, పంజాబ్ ది షేర్ జట్లు ఈ సెలబ్రిటీ లీగ్‌లో పోటీపడుతున్నాయి.అన్ని జట్లు ఢీ అంటే ఢీ అని తలపడుతున్నాయి.అయితే సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌లో ఆటగాళ్ల మధ్య వివాదం చేలరేగింది.దీంతో గ్రౌండ్‌లోనే ఆటగాళ్లు గొడవకు దిగారు. పంజాబ్ ది షేర్, కర్ణాటక బుల్డోజర్స్ జట్ల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌లో భాగంగా శనివారం పంజాబ్ ది షేర్, కర్ణాటక బుల్డోజర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో కర్ణాటక జట్టు కేవలం 2 పరుగుల తేడాతో ఓడిపోయింది. మ్యాచ్ మధ్యలో నింజా ఎన్జే, కీపర్ సుదీప్ మధ్య గొడవ మొదలైంది. ఇరు ఆటగాళ్ల మధ్య మాటల తూటాలు పేలాయి.దీంతో గ్రౌండ్‌లో వాతవారణం ఒక్కసారిగా వేడెక్కింది.ఒకరినొకరు వార్నింగ్ ఇచ్చుకునే వరకు పరిస్థితి వెళ్లింది. పరిస్థితి చేయి దాటిపోయిందని గ్రహించిన అంపైర్లు, ఆటగాళ్లకు సర్ది చెప్పారు.

అయితే మ్యాచ్ ముగిసిన అనంతరం కిచ్చా సుదీప్ స్వయంగా వెళ్లి తాను గొడవ పడిన ఆటగాడు నింజాతో చేతులు కలిపాడు. అతన్ని హగ్ చేసుకుని నవ్వుతో మాట్లాడాడు. అలాగే పంజాబ్‌కు చెందిన ఇతర ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోన్న అనుష్క, ప్రభాస్ ఫిదా

హీరోయిన్ అనుష్క శెట్టి సినిమాల్లో కనిపించి చాలాకాలం అయింది. అయినప్పటికి కూడా అభిమానుల్లో ఆమె క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. అతి తక్కువ కాలంలోనే అనుష్క తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నారు. తెలుగులో స్టార్ హీరోలందరితోనూ నటించి ఫుల్ పాపులారిటీని సంపాదించుకుందామె. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూ స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా అరుంధతి సినిమాతో అనుష్క రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. తెలుగులో హీరోలతో సమానంగా అనుష్కకు మార్కెట్ ఉందంటే అతిశయోక్తి కాదు.అయితే గత కొంతకాలంగా అనుష్క సినిమాలు చేయడం తగ్గించేసిందనే చెప్పాలి. జీరోసైజ్ సినిమాతో లావు పెరగిన అనుష్క తర్వాత బరువు తగ్గడానికి చాలా ప్రయత్నాలు చేసింది. దాదాపు 100 కేజీలకు పైగా బరువు పెరిగి షాకిచ్చింది. ఆవెంటనే



'నిశ్శబ్దం' సినిమా కోసం బరువు తగ్గి మాములు స్థితిలోకి వచ్చింది. రెండేళ్ల క్రితం యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో అనుష్క ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత మళ్లీ కనిపించింది లేదు.కథ నచ్చితే తప్పిస్తే అనుష్క సినిమా ఒప్పుకోదనే విషయం తెలిసిందే. అనుష్క ప్రస్తుతం 'కథానర్' అనే మలయాళ సినిమాలో నటిస్తున్నారు. దీంతో పాటు ఘాటీ అనే తెలుగు సినిమాలో కూడా అనుష్క నటిస్తోంది. ఈ సినిమా టీజర్ అందర్నీ ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే అనుష్క తాజాగా తన సోషల్ మీడియాలో తన ఫొటోను షేర్ చేసింది. మెరున్ చీర కట్టుకుని బొట్టు పెట్టుకుని ఫ్రీ హెయిర్‌లో ఉన్న ఫొటోని షేర్ చేయడంతో అంతా షాక్ అవుతున్నారు.అనుష్క క్యూట్ లుక్ సోషల్ మీడియాని షేక్ చేస్తోంది. ప్రభాస్ కనుక అనుష్కను ఇలా చూస్తే ఫిదా అవడం కామెంట్స్ చేస్తున్నారు.

## తమిళ నటుడు అజిత్‌కు మరోసారి ప్రమాదం.. గాల్లో పల్టీలు కొట్టిన కారు



తమిళ నటుడు అజిత్‌కు మరోసారి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. స్పెయిన్‌లో జరుగుతున్న రేసింగ్‌లో ఆయన కారు ప్రమాదానికి గురి కాగా.. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అందుకు సంబంధించిన వీడియోను అజిత్ టీం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. దీంతో ప్రస్తుతం ఈ వీడియో ఫుల్ వైరల్ గా మారింది.ఇటీవల స్పెయిన్‌లోని వాలెన్సియాలో జరిగిన పోర్షే స్ప్రింట్ ఛాలెంజ్ రేస్‌లో పాల్గన్నారు. ఈ రేస్ సమయంలో, ఆయన నడిపిన కారు ముందు వెళుతున్న మరో కారును ఢకొట్టడంతో గాల్లో రెండుసార్లు పల్టీలు కొట్టింది. అయితే అజిత్ ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడగా.. ఆయనకు తీవ్రమైన గాయాలేమీ కాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన కారు నుంచి క్షేమంగా దిగినట్లు వీడియోలో కనిపించింది. దీంతో అజిత్ అభిమానులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఇక రేసింగ్ అంటే అజిత్‌కు మహా ఇష్టమన్న విషయం తెలిసిందే. అజిత్ కార్ రేసింగ్ అనే ఒక టీమ్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాడు. ఈ ఏడాది జనవరిలో జరిగిన దుబాయ్ కార్ రేసింగ్ ఈవెంట్‌లో అజిత్ టీం మూడో తెలిసిందే.

## ఆ విషయం సందీప్ కు తెలియదట!



యువ కథానాయకుడు సందీప్ కిషన్ 'పీపుల్ స్టార్' అనే బిరుదును ఇవ్వడంపై గత రెండు రోజులుగా సోషల్ మీడియాలోనే కాదు చిత్రసీమలోనూ చర్చ జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై సందీప్ కిషన్ తో పాటు ఆ బిరుదును అతనికి ఇచ్చిన నిర్మాత అనిల్ సుంకర సైతం స్పందించారు. ఆదివారం సందీప్ కిషన్ నటిస్తున్న 30వ చిత్రం 'మజాకా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ప్రేమలో పడిన తండ్రీ కొడుకుల కథతో ఈ చిత్రాన్ని వినోదాత్మకంగా దర్శకుడు త్రినాథరావు నక్కిన తెరకెక్కించినట్టు ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. ఈ నెల 26న శివరాత్రి కానుకగా 'మజాకా' జనం ముందుకు రాబోతోంది.ఈ విషయం ఇలా ఉంటే... ఈ వేదికపై 'పీపుల్స్ స్టార్' అనే బిరుదుపై సందీప్ కిషన్ వివరణ ఇచ్చాడు. నిజానికి పేరు ముందు బిరుదులు పెట్టుకోవడంపై తనకంత ఆసక్తి ఉండదని అన్నాడు. వాటి గురించి పట్టించుకోననీ చెప్పాడు. అంతేకాదు... అసలు 'పీపుల్స్ స్టార్' అనే బిరుదు ఆర్. నారాయణమూర్తికి ఉందనే విషయమే తనకు తెలియదని అన్నాడు. దాదాపు పదిహేనేళ్ళుగా చిత్రసీమలో సందీప్ కిషన్ ఉన్నాడు. అంతేకాకుండా అతని మేనమామలు ఛోటా కె నాయుడు, శ్యామ్ కె నాయుడు సైతం ఈ రంగంలో కొన్నేళ్ళుగా సినిమాటోగ్రాఫర్స్ గా రాణిస్తున్నారు. మరి ఇంతకాలంగా ఈ రంగంలో ప్రత్యక్ష సంబంధం ఉన్న సందీప్ కిషన్... ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత ఆర్. నారాయణమూర్తికి 'పీపుల్స్ స్టార్' అనే బిరుదు ఉందని తెలియదనడం కాస్తంత విడ్డూరంగా ఉందని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు.'మజాకా' చిత్ర నిర్మాత అనిల్ సుంకర అయితే... సందీప్ కిషన్ కు 'పీపుల్స్ స్టార్' అనే బిరుదు తానే ఇచ్చానని చెప్పారు. 'వెంకటాద్రి ఎక్స్ ప్రెస్' నాటి సందీప్ కిషన్ కాదని... ఇప్పుడు అతని స్థాయి పెరిగిందని, అసలు ఈ బిరుదు ఎందుకు ఇచ్చామో రాబోయే రోజుల్లో తెలుస్తుందని అన్నారు.

# అవును.. ఆ పార్ట్‌కు సర్జరీ చేయించుకున్నా తప్పేంటీ..నా బాడీ నా ఇష్టం..!

శృతి హాసన్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. లోక నాయకుడు కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీకి పరిచయం అయిన శృతి హాసన్..అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటించి మంచి పాపులారిటీని సంపాదించుకుంది. సింగర్‌గా కూడా శృతి హాసన్‌కు మంచి గుర్తింపు ఉంది. స్టార్ హీరోయిన్‌గా ఎక్కువ కాలం కొనసాగుతుందనుకున్న శృతి హాసన్ కెరీర్ గాడి తప్పింది. తన వ్యక్తిగత జీవితమే శృతి సినీ కెరీర్‌ను పాడు చేసింది.వరుస సినిమాలతో బిజీగా ఉన్న సమయంలోనే మైఖేల్ కొసలే అనే వ్యక్తితో శ్రుతి హాసన్ డేటింగ్ చేసింది. పెళ్లికి ముందే ఇద్దరు కలిసి ఒకే ఇంట్లో కాపురం కూడా పెట్టారు. కొన్నేళ్ళ బాగానే సాగిన వీరి రిలేషన్‌షిప్‌కు 2019లో తెరపడింది. విభేదాలు తలెత్తడంతో మైఖేల్ కొసలేకు శ్రుతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది.కొద్ది రోజులకే ముంబైకి చెందిన డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శ్రుతి మరోసారి ప్రేమలో పడింది.రెండేళ్ల అతనితో డేటింగ్ నడిపిన శ్రుతి హాసన్



ఇటీవలే అతనికి కూడా బ్రేకప్ చెప్పింది.శాంతను హజారికతో ఉన్న ప్రతి మూమెంట్ ని సోషల్ మీడియాలో షేర్ చేసేది.శాంతను హజారిక కూడా శృతి హాసన్‌కు బ్రేకప్ చెప్పాడు. చేసిన తప్పును గ్రహించిన శృతి హాసన్..తిరిగి సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆమె ఖాతాలో నాలుగు హిట్లు చేరాయి.చిరంజీవితో కలిసి నటించిన 'వాల్తేరు వీరయ్య', బాలకృష్ణతో "వీరసింహారెడ్డి", నానితో "హాయ్ నాన్న" సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించి మెప్పించింది. ప్రభాస్‌తో నటించిన 'సలార్' కూడా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడంతో..శృతి హాసన్ కెరీర్ పరంగా బాగా కలిసి వచ్చింది.ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శృతి హాసన్ ఎప్పటికప్పుడు అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా శృతి హాసన్ తన సర్జరీ గురించిన విషయాన్ని బయటపెట్టింది.హౌటర్‌ఫ్లై షో, ది మేల్ ఫెమినిస్ట్‌తో పాత ఇంటర్వ్యూలో శ్రుతి మాట్లాడుతూ.. తన ముక్కుకు జరిగిన సర్జరీ గురించి వివరించారు.నేను నా ముక్కును సరి చేసుకున్నాను. నా ముక్కు ఇంతకు ముందు భిన్నంగా ఉండేది.

# అక్కినేని నాగార్జున అసలు పేరు తెలుసా?

యువసామ్రాట్ గా పేరు తెచ్చుకొని అగ్ర కథానాయకుల్లో ఒకడిగా ఉన్న అక్కినేని నాగార్జున కాలక్రమంలో మన్మథుడు నాగార్జునగా మారారు. ఆ తర్వాత కింగ్ నాగార్జున అయ్యారు. సినిమా ఒక్కటే ఆయన వ్యాపకం కాదు. అనేకరకాల వ్యాపారాలు చేస్తారు. రియల్ ఎస్టేట్, రెస్టారెంట్స్, కన్ స్ట్రక్షన్స్, కన్వెన్షన్స్.. ఇలా చాలారకాల వ్యాపారాలున్నాయి. విజయవంతమైన వ్యాపారవేత్తగా పేరు తెచ్చుకున్నారు. శివ సినిమాతో తెలుగు సినీ పరిశ్రమను మలుపుతిప్పారు. అటువంటి ట్రెండ్ సెట్టర్ సినిమాను, అటువంటి దర్శకుడిని పరిశ్రమకు అందించారు. కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో చాలా ముందుంటారు.పరిశ్రమకు మూలస్తంభాల్లా నిలిచారుచిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ తో కలిసి 1990 దశాబ్దంలో తిరుగులేని హీరోగా చెలామణి అయ్యారు. ఈ నలుగురు పరిశ్రమకు నాలుగు స్తంభాల్లా నిలబడ్డారు. ప్రస్తుతం ఈ నలుగురు హీరోల్లో బాలయ్య వరుస సూపర్ హిట్లతో అగ్రస్థానంలో ఉండగా, వెంకటేష్, చిరంజీవి తర్వాత స్థానాల్లో నిలిచారు. నాగార్జున ఒక్కరే బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వడంలో బాకీ పడ్డారు. ప్రస్తుతం ధనుష్ కుబేర, రజనీకాంత్ కూలీ



సినిమాల్లో నటిస్తున్నారు. కూలీలో విలన్ గా తొలిసారి నటిస్తున్నారు. ఇవి పూర్తయిన తర్వాత తన 100వ సినిమాను పట్టాలెక్కించాలని భావిస్తున్నారు. దీనికోసం ఎన్నో కథలను వింటున్నారు.ఆలస్యంగా తెలిసిందని ఆశ్చర్యపోతున్నారు సినీ పరిశ్రమకు వచ్చిన కొత్తలో నాగార్జున అనే అందరూ పిలిచారు. అయితే చాలామందికి నాగార్జున అసలు పేరు తెలియదు. అక్కినేని నాగేశ్వరరావు తన చిన్నకొడుకైన నాగార్జునకు నాగార్జున సాగర్ అనే పేరు పెట్టారు. నాగార్జున జన్మించిన సమయంలో నాగార్జున సాగర్ లాంటి అతి పెద్ద మానవ నిర్మిత మహాసాగరం లాంటి ఆనకట్ట నిర్మాణమవడంతో నాగేశ్వరరావు ఈ నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత నాగార్జున తన పేరు చివర ఉన్న సాగర్ అనేదాన్ని తీసేసి నాగార్జున అని ఉంచుకున్నారు. ఇప్పటివరకు అదేపేరుతో కొనసాగుతున్నారు. నాగార్జున అసలు పేరు నాగార్జునసాగర్ అని తెలిసి అభిమానులు, సినీ ప్రియులు ఆశ్చర్యపోతున్నారు.

చిరంజీవి,మోహన్ బాబు, రజనీకాంత్ లా నాగార్జున కూడా పేరు మార్చుకున్న విషయం చాలా ఆలస్యంగా తెలిసిందంటున్నారు.

## వంగే రకం కాదు మింగే రకాన్ని అంటున్న ఆనంది



నటి ఆనంది తెలుగులో కంటే తమిళంలో ఎక్కువ విభిన్నమైన పాత్రలు దక్కాయి. దాంతో కొంతకాలంగా కోలీవుడ్ లోనే ఆనంది పలు చిత్రాలు చేస్తోంది. అయితే తెలుగులోనూ ఇప్పుడిప్పుడే ఆమెను వెతుక్కుంటూ కొన్ని పాత్రలు వెళుతున్నాయి. ఆ మధ్య 'జాంబిరెడ్డి' హీరోయిన్ గా నటించిన ఆనంది... ఆ తర్వాత 'శ్రీదేవి షోడా సెంటర్, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' చిత్రాలలో నటించింది. తాజా ఇప్పుడు 'భైరవం' చిత్రంలోనూ నటిస్తోంది. అలానే ఆమె 'శివంగి'అనే చిత్రంలోనూ యాక్ట్ చేస్తోంది.ఆనందితో పాటు వరలక్ష్మీ శరత్ కుమార్ జాన్ విజయ్, డా. కోయ కిశోర్ ఇందులో కీలక పాత్రలు పోషించారు. 'శివంగి' మూవీని దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో నరేశ్ బాబు పి నిర్మించారు. ఈ పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ మూవీ ఫస్ట్ కాపీ ఇటీవలే విడుదలై చక్కని స్పందన తెచ్చుకుంది. తాజాగా మేకర్స్ టీజర్ ను విడుదల చేశారు. ఓ గృహిణి జీవితంలో ఒక్క రోజులో జరిగిన ఊహించని సంఘటనల నేపథ్యంలో 'శివంగి' రూపుదిద్దుకుందని ఈ టీజర్ చూస్తుంటే అర్థమౌతోంది. ఒక క్రైమ్ సీన్ ను ప్రజెంట్ చేస్తూ ప్రారంభమైన ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఎ.హెచ్. కాషిఫ్, ఎబినేజర్ పాల్ సంగీతం అందించిన ఈ చిత్రానికి భరణి కె ధరన్ సినిమాటోగ్రాఫర్. మార్చి 7వ తేదీ ఈ సినిమా జనం ముందుకు రాబోతోంది.

## సమ్మర్ కే జాతకం చెబుతానంటున్న సారంగపాణి



శ్రీదేవి మూవీస్ పతాకంపై సీనియర్ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'సారంగపాణి జాతకం'మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో ప్రియదర్శి రూప కొడవాయూర్ జంటగా నటించారు. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' ట్రెండ్ అవుతున్నాయి. అలానే టీజర్ కు మంచి స్పందన లభిస్తోంది.'జెంటిల్ మన్, సమ్మోహనం' చిత్రాల దర్వాత శ్రీదేవి మూవీస్ బ్యానర్ లో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న మూడో చిత్రమిది. ఈ సినిమాను వేసవి కానుకగా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తాజాగా తెలిపారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని, డబ్బింగ్ తో పాటు ఇతర పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం తుదిదశకు చేరుకుందని తెలిపారు. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు ఈ సినిమా జవాబు ఇస్తుందని, ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు ఇందులో ఉంటాయని మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

# అద్భుతం... చాలా సంవత్సరాల తర్వాత 100 రోజులు ఆడిన సినిమా

ఈరోజుల్లో సినిమాలు థియేటర్లలో 100 రోజులు ఆడటం అనేది కలగా మారిపోయింది. ఓటీటీలు అందుబాటులోకి రావడం, శాటిలైట్ ఛానల్స్ లో కూడా వెంటనే కొత్త సినిమాలు వేస్తుండటంతో ప్రజలు థియేటర్లకు, మల్టీప్లెక్స్ లకు వెళ్లడం తగ్గించారు. హీరోలు, నిర్మాతలు, దర్శకులు కలిసికట్టుగా ప్రభుత్వాలతో మాట్లాడుకొని మొదటి రెండు వారాలు లేదంటే 10 రోజులు టికెట్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచేసుకొని అభిమానాన్ని దోపిడీ చేసుకుంటున్నారు. దీనికితోడు థియేటర్ల క్యాంటీన్లలో మరో ధరల దోపిడీ ఉంటుంది. ఇన్ని దోపిడీలను తట్టుకోలేమని భావించిన సినీ ప్రియులంతా తమ ఇళ్లల్లోనే హోం థియేటర్లు ఏర్పాటు చేసుకొని వాటిల్లో కుటుంబంతో కలిసి సినిమాలు




చూస్తున్నారు.సంచలన విజయం సాధించిందిదీంతో చాలావరకు సింగిల్ థియేటర్లు వాణిజ్య సముదాయాలుగా, కల్యాణ మండపాలుగా మారిపోయాయి. ఇటువంటి తరుణంలో ఓ సినిమా అద్భుతం చేసింది. శతదినోత్సవాన్ని మరిచిపోయిన సినీ పరిశ్రమకు మళ్లీ ఆ వేడుకను గుర్తుచేసి వైభవంగా నిర్వహించుకునేలా చేసింది. ఆ సినిమా ఏదో కాదు.. అమరన్. రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో శివ కార్తికేయన్, సాయిపల్లవి హీరో హీరోయిన్లుగా నటించిన కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861